మన మీ.. వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం
TGBIL/25/A0512
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
బుధవారం
26 ఆగస్టు 2026
పేజీలు : 4
@mvaartanews
www.mivaartanews.com

## పెండింగ్ భూసేకరణ,
# ఆర్ అండ్ ఆర్ సమస్యలను పరిష్కరించాలి.

- రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి.
- భూసేకరణ, ఆర్ అండ్ ఆర్ కోసం భారీగా నిధులు.





**ఖమ్మం ఆగస్టు 25 మీ వార్త ప్రతినిధి:** రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి నిర్దేశిత ఆయకట్టుకు పూర్తిస్థాయిలో సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఇందుకోసం ప్రాజెక్టుల పరిధిలో పెండింగ్‌లో ఉన్న భూసేకరణ, పునరావాసం పునరావాస పునరుద్ధరణ (ఆర్ అండ్ ఆర్), అటవీ సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో సాగునీటి ప్రాజెక్టుల పరిధిలో పెండింగ్ భూసేకరణ, ఆర్ అండ్ ఆర్ సమస్యలపై రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఖమ్మం కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టుల పూర్తి చేసి, నిర్దేశిత ఆయకట్టుకు సాగునీరు అందించడంపై ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. ప్రాజెక్టుల వారీగా అవసరమైన భూసేకరణ, పెండింగ్‌లో ఉన్న ఆర్‌అండ్‌ఆర్ చెల్లింపులను గుర్తించి ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించాలని మంత్రి ఆదేశించారు. భూసేకరణను చీఫ్ ఇంజినీర్లు ఒక సవాల్‌గా తీసుకుని యుద్ధప్రాతిపదికన పనిచేయాలని మంత్రి సూచించారు. రెవెన్యూఅధికారులతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. భూసేకరణ, ఆర్‌అండ్‌ఆర్‌కు సంబంధించిన టోకెన్లను త్వరితగతిన క్లియర్ చేయడంతో పాటు పెండింగ్ అవార్డులను వీలైనంత త్వరగా పాస్ చేయాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ల పీడీ ఖాతాలకు చేరిన నిధులు అర్హులైన లబ్ధిదారులకు త్వరితగతిన చేరేలా చర్యలు తీసుకోవాలని, రైతులకు న్యాయమైన పరిహారం అందించి భూమిని సకాలంలో సేకరించాలని మంత్రి సూచించారు. భూసేకరణ ప్రక్రియలో ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేసి స్థానిక సమస్యలను పరిష్కరించాలన్నారు. సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, ఆర్‌అండ్‌ఆర్, అటవీ సమస్యల్లో ఎలాంటి అవరోధాలు ఉన్నా వెంటనే పరిష్కరించాలని, అవసరమైన అంశాలను తన దృష్టికి నేరుగా తీసుకొని రావాలని కలెక్టర్లకు మంత్రి తెలిపారు. కలెక్టర్లు నీటిపారుదల శాఖ కార్యదర్శితో నిరంతరం సమన్వయం చేసుకుంటూ సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో నీటిపారుదల శాఖ సిఇ వాసంతి, ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా ఓపెన్
# చెస్ పోటీలలో రాణించిన నారాయణ విద్యార్థి.

- నారాయణ స్కూల్ విద్యార్థి చెరుకూరి. తనుష్.



**ఖమ్మం ఆగస్టు 25 మన మీ వార్త:**
ద
ప్రతిష్టాత్మకమైన ఆల్ ఇండియా ఓపెన్ చెస్ (అండర్ -11) పోటీలలో 6వ స్థానం సాధించి పాఠశాలకు గర్వకారణంగా నిలిచాడు. అంతేకాకుండా, చెస్‌లో తన ప్రతిభను చాటుకుంటూ పేడే రేటింగ్ 1504 సాధించడం విశేషం. ఈ విజయం అతని కృషి, పట్టుదల మేధస్సుకు నిదర్శనం. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా నారాయణ విద్యాసంస్థల ఏ.జీ.ఎం రాంకీ, ఆర్ అండ్ హెడ్స్ అనిల్ కుమార్, రాజేశ్వరరావు ఆర్. ఐ క్రాంతి కుమార్, కోఆర్డినేటర్స్ ప్రవీణ్ కుమార్, వినోద లక్ష్మి,నీలిమ పాఠశాల ప్రిన్సిపల్ జి.నవీన్ కుమార్ మరియు పీఈటీలు చందు ,పావని చెరుకూరి. తనుష్‌ను హృదయపూర్వకంగా అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## యాక్షన్ ప్లాన్ కనుగుణంగా
# పంచాయతీల్లో పనులు నిర్వహించాలి.

- డి ఎల్ పి ఓ టి రాంబాబు.



**కారేపల్లి, ఆగస్టు 25 మీ వార్త ప్రతినిధి:** గ్రామపంచాయతీలలో యాక్షన్ ప్లాన్ కనుగుణంగా అభివృద్ధి పనులు నిర్వహించాలని డిఎల్పిఓ తేజావత్ రాంబాబు అన్నారు. సింగరేణి మండలంలోని వివిధ గ్రామపంచాయతీలకు చెందిన సర్పంచులు డీఎల్పీఓ తేజావత్ రాంబాబుతో మంగళవారం ప్రత్యేక సమావేశం అయ్యారు. స్థానిక ఎంపీఓ మల్లెల రవీంద్ర ప్రసాద్ డీఎల్పీఓ రాంబాబు సంయుక్తంగా సర్పంచులతో మాట్లాడుతూ గ్రామ పంచాయతీ రికార్డులు ఎప్పటికప్పుడు అప్డేట్ కావాలని సూచించారు. అంతర్గత రోడ్లకు గ్రావెల్ తోలకాలు చేపడితే బిల్లులు చేయడం లేదని సర్పంచులు డీఎల్పీ దృష్టికి తీసుకెళ్లారు. గ్రామ పంచాయతీలకు ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక గురించి తీసుకోవాల్సిన నిబంధనలను గూర్చి చర్చించారు. ఈ సమావేశంలో సింగరేణి మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు భూక్యా రంజిత్ కుమార్, గుమ్మడి సందీప్, దండు ప్రవీణ్, హేమలత, మత్రు, పొడుగు పెంటయ్య, బాబు సింగ్, హనుమంతరావు పాల్గొన్నారు.

## హైదరాబాద్ మలక్పేట్ యశోదా హాస్పిటల్ లో
# ఎంజీహెచ్ఎల్ ఐజిహెచ్ఎల్ క్యాప్సులర్ రిలీజ్తో డబుల్ రో రిపేర్ విజయవంతం

- ఆర్థ్రోస్కోపీ సర్జన్ డాక్టర్ కృష్ణ సుబ్రహ్మణ్యం డాక్టర్ ఈ. నరేష్.




**ఖమ్మం ఆగస్టు 25 మీ వార్త ప్రతినిధి:** ఖమ్మం యశోద మెడికల్ సెంటర్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో హైదరాబాద్ మలక్పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్ సర్జన్, స్పోర్ట్స్ ఇంజ్యూరీస్, ఆర్థ్రోస్కోపీ సర్జన్ డాక్టర్ కృష్ణ సుబ్రహ్మణ్యం డాక్టర్ ఈ. నరేష్ మాట్లాడుతూ భుజంలో నొప్పి వస్తే వయసు ప్రభావమో ఎక్కువగా పనిచేయడం వల్లనో లేదా సాధారణ కండరాల నొప్పిగానో భావించి చాలామంది నిర్లక్ష్యం చేస్తుంటారు. అయితే నొప్పి తగ్గకుండా కొనసాగుతూ చెయ్యి పైకి ఎత్తడం లేదా కదిలించడం కష్టంగా మారితే అది రొటేటర్ కఫ్ టియర్ కావచ్చు భుజం కీలును స్థిరంగా ఉంచడంతో పాటు చెయ్యి కదలికలకు సహాయపడే టెండన్లు చీలిపోవడాన్ని రొటేటర్ కఫ్ టియర్ అంటారు. దీనికి సకాలంలో చికిత్స అందించకపోతే చీలిక మరింత పెరిగి నొప్పి బలహీనత భుజం కదలికలు తగ్గిపోవడంతో పాటు రోజువారీ పనులు చేసుకోవడం కూడా కష్టంగా మారవచ్చు సకాలంలో ఆర్థోపెడిక్ నిపుణులను సంప్రదించి అత్యాదునిక ఆర్థ్రోస్కోపిక్ చికిత్స తీసుకోవడం ద్వారా దెబ్బతిన్న టెండన్ను సరిచేసి భుజం పనితీరును పునరుద్ధరించవచ్చు. ఇటువంటి సమస్యతో బాధపడుతున్న ఖమ్మంకు చెందిన 57 ఏళ్ల పులిచింతల బాశమ్మకు మలక్పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఆర్థోపెడిక్ వైద్యబృందం విజయవంతంగా చికిత్స అందించింది. ఆమె కొంతకాలంగా కుడి భుజంలో నిరంతర నొప్పితో పాటు చెయ్యి కదలికలు తగ్గిపోవడంతో బాధపడుతున్నారు. సమగ్ర వైద్య పరీక్షలు, అవసరమైన పరిశోధనల అనంతరం ఆమె కుడి భుజంలో రొటేటర్ ఆఫ్ టియర్ ఉన్నట్లు వైద్యులు నిర్ధారించారు. టెండన్ చీలిక స్వభావంతో పాటు భుజం కదలికలు పరిమితం కావడాన్ని పరిగణనలోకి తీసుకుని,దెబ్బతిన్న రొటేటర్ కప్పు సరిచేసి భుజం కదలికలను మెరుగుపరిచేందుకు అత్యాధునిక ఆర్థ్రోస్కోపిక్ రిపేర్ చేయాలని వైద్యబృందం నిర్ణయించింది. రొటేటర్ కఫ్ రిపేర్ తర్వాత విజయవంతంగా కోలుకోవడం. ప్రణాళికాబద్ధమైన పునరావాసం కూడా అంతే కీలకం ప్రారంభ దశలో భుజాన్ని తగిన విధంగా స్థిరంగా ఉంచడం,ఆ తర్వాత నిపుణుల పర్యవేక్షణలో క్రమంగా కదలికల వ్యాయామాలు, ఫిజియోథెరపీ చేయడం ద్వారా భుజం కదలికలు, పనితీరును తిరిగి పొందవచ్చు అని అన్నారు . ఈ కార్యక్రమంలో మేనేజర్ సందీప్, నాగార్జున, జాన్ బాబు, అసిస్టెంట్ మేనేజర్ రాజేష్ యశోద మెడికల్ సెంటర్ పేషెంట్ భాషమ్మ, అటెండర్ బిందు పాల్గొన్నారు.

## ఇతరుల పట్ల సహాయ సహకారాలు కలిగి ఉండాలి

- ప్రభువు బోధనలే జీవితానికి మార్గదర్శకాలు పాస్టర్ లివింగ్స్టన్.



**కారేపల్లి ఆగస్టు 25 మీ వార్త ప్రతినిధి:**

మనము స్వార్థ చింతన విడనాడి ఇతరులకు సహాయ సహకారాలు తోపాటు ప్రభువు బోధనలై జీవితానికి మార్గదర్శకాలుగా మలుచుకోవాలని పాస్టర్ లీవిస్టన్ అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లి లో సోమవారం సింగరేణి మండల పాస్టర్ సమావేశం బాలరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ మాట్లాడుతూ మనము ఏసు బోధనలు ప్రబోధించే సేవకులుగా మనం మరో సేవకులను గౌరవించుకోవాలని అన్నారు. వాక్యము ఏదైతే చెప్తుందో వాక్య ప్రకారముగా మనమందరము భక్తులై ఉండాలని ప్రబోధించారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాప అధ్యక్షులు తన్నీరు మధుసూదన్ రావు, మండల ప్రెసిడెంట్ ప్రేమ్ సాగర్, సెక్రెటరీ విలియం కేరి, గౌరవ అధ్యక్షులు ఎం బాబురావు, ప్రచరణ కర్త జయరాజు, ఉపేందర్, ఎలీషా జాన్సన్, కమలాకర్, త్యాగరాజ్ సాల్మన్ రాజ్, రాజు, భక్త సింగ్, శ్యాంసుందర్, బాల క్రిష్ణ, పేతురు, జకరయ్య, సుదర్శన్, దైవజనురాలు తదితరులు పాల్గొన్నారు.

## సత్తుపల్లి ఏరియా ఎలక్ట్రికల్ సబ్
# స్టేషన్ ఉద్యోగులకు కన్వినెన్స్ వెహికల్ ఏర్పాటు చేయాలి.

- ఐఎన్టియుసి ఉప ప్రధాన కార్యదర్శి తీగల క్రాంతి కుమార్.



**సత్తుపల్లి ఆగస్టు 25 మీ వార్త టౌన్ రిపోర్టర్:** స్థానిక సత్తుపల్లి పట్టణం సింగరేణిలో తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డ్ చైర్మన్, ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు సత్తుపల్లి ఏరియా అవుట్ డోర్ ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ ఉద్యోగులకు కన్వినెన్స్ వెహికల్ ఏర్పాటు చేయాలని సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ సరికొండ వెంకటాచారి నీ మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం ఇచ్చిన ఐఎన్టీయూసీ ఉప ప్రధాన కార్యదర్శి తీగల క్రాంతి కుమార్. తీగల క్రాంతికుమార్ మాట్లాడుతూ సత్తుపల్లి ఏరియా పరిధిలోని జే.వి.ఆర్ ఓసి, కిష్టారం ఓసి, జే.వి.యర్ సి.హెచ్.పి, జే.వి.ఆర్ డిస్పెన్సరీ, గెస్ట్ హౌస్, ఇల్లందు బంగ్లాస్, పి.వి.ఎన్ ఆర్ కాలనీకి సంబంధించిన సబ్ స్టేషన్, ఎలక్ట్రికల్ విభాగానికి సంబంధించిన అవుట్ డోర్ పనులు నిరంతరం కొనసాగుతున్నందున ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ ఉద్యోగులు గనుల ప్రదేశాలకు, కాలనీల సబ్ స్టేషన్ విద్యుత్ అంతరాయాల నివారణ, ఎలక్ట్రికల్ పరికరాల తనిఖీలు సమయానుకూలంగా పూర్తి చేయడానికి రవాణా సౌకర్యం ఎంతో అవసరమైనదని ప్రస్తుతం తగిన రవాణా సౌకర్యం లేక ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారని తెలియజేశారు. సత్తుపల్లి ఏరియాలో అవుట్ డోర్ ఎలక్ట్రికల్ వర్క్ సక్రమంగా, వేగవంతంగా నిర్వహించేందుకు అవుట్ డోర్ ఎలక్ట్రికల్ విభాగానికి ప్రత్యేకంగా కన్వీనియన్స్ వెహికల్ ను ఏర్పాటు చేయాలని సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్, ఐఎన్టీయూసీ తరపున జనరల్ మేనేజర్ సరికొండ వెంకటాచారి ని కోరారు. ఏరియా జనరల్ మేనేజర్ సరికొండ వెంకటాచారి సానుకూలంగా స్పందించి ఏరియా అవుట్ డోర్ ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ ఉద్యోగులకు కన్వీనియన్స్ వెహికల్ ఏర్పాటుకు సంబంధిత అధికారులకు ఆదేశాలు పంపిస్తానని తెలిపారు అని తెలియజేశారు.

## పీడీఎస్ బియ్యాన్ని బ్లాక్
# మార్కెటింగ్‌కు పాల్పడుతున్న నిందితుడిపై పీడీ యాక్ట్.



**సత్తుపల్లి ఆగస్టు 25 మీ వార్త అర్ సి:** పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేసి అంతర్రాష్ట్రాలకు తరలించి బ్లాక్ మార్కెట్‌లో విక్రయిస్తూ ఆర్థిక లాభాలు ఆర్జిస్తున్న మీర్జా జిలానీ బేగ్ (48) సం,,పై పీడీ యాక్ట్‌ను అమలు చేసినట్లు ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు,ఖమ్మం జిల్లా తల్లాడ మండలం మిట్టపల్లి గ్రామానికి చెందిన మీర్జా జిలానీ బేగ్ (48) సం,, రేషన్ డీలర్లు, వారి ఏజెంట్ల ద్వారా కార్డుదారులకు అందాల్సిన సబ్సిడీ పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. నిందితుడిపై తల్లాడ పోలీస్ స్టేషన్లలో పీడీఎస్ బియ్యం అక్రమ కొనుగోలుసంబంధించి మొత్తం నాలుగు కేసులు నమోదయ్యాయని పేర్కొన్నారు. ఈ కేసుల్లో భారతీయ న్యాయ సంహిత (బి న్ ఎస్), ఎసెన్షియల్ కమాడిటీస్ యాక్ట్ (ఈ సి ఏ), తెలంగాణ పీడీఎస్ కంట్రోల్ ఆర్డర్స్‌కు సంబంధించిన వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఇలాంటి కార్యకలాపాల ద్వారా సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన పేదలకు ఉద్దేశించిన ఆహార భద్రత వ్యవస్థకు తీవ్ర విఘాతం కలుగుతోందని, సమాజానికి అవసరమైన నిత్యావసర వస్తువుల సరఫరా వ్యవస్థను కూడా ప్రతికూలంగా ప్రభావితం చేస్తున్నట్లు పేర్కొన్నారు. నిందితుడిపై గతంలో పలుమార్లు కేసులు నమోదు కావడంతో పాటు, (బి ఎన్ ఎస్ ఎస్ )సెక్షన్ 35(3) కింద నోటీసులు జారీ చేసినప్పటికీ తన ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాలేదని, ఈ నేపథ్యంలో పీడీ యాక్ట్ అమలు చేసి వైరా సిఐ వెంకట ప్రసాద్, తల్లాడ ఎస్సై వెంకట కృష్ణ నిందితుడిని అదుపులోకి తీసుకోని హైదరాబాద్‌లోని చంచల్‌గూడ సెంట్రల్ జైలు తరలించడం జరిగింది.ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు అందాల్సిన బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేయడం, నిల్వ చేయడం, బ్లాక్ మార్కెట్‌కు తరలించడం వంటి కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు కొనసాగుతాయని ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ స్పష్టం చేశారు.

## పత్తి జిన్నింగ్ మిల్లును సందర్శించిన మార్కెటింగ్
# అధికారి యాజమాన్యానికి పలు సూచనలు.

- మార్కెటింగ్ అధికారి ఎంఏ అలీమ్.



**కారేపల్లి ఆగస్టు 25 మీ వార్త ప్రతినిధి:** సింగరేణి మండలం అ ప్పాయి గూడెం గ్రామపంచాయతీ పరిధిలోగల లక్ష్మి ప్రియకొటెక్ జిన్నింగ్ మిల్ ను భద్రాద్రి కొత్తగూడెంజిల్లా మార్కెటింగ్ అధికారి ఎంఏ అలీంమంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా మార్కెటింగ్ అధికారి మాట్లాడుతూ పత్తి సీజన్ ఆరంభ క్రమంలో సీసీఐ కొనుగోలు కేంద్రానికిజిన్నింగ్ మిల్లు ను సిద్ధం చేయటానికి మిల్లుయాజమాన్యానికి సూచనలు ఇచ్చారు. జిన్నింగ్ మిల్లు యంత్రాలను పత్తి జిన్నింగ్ చేయటానికి అనువుగా మరమ్మత్తులు చేయించుకోవాలన్నారు. జిన్నింగ్ మిల్లు యాజమాన్యం మారిన క్రమంలో కొత్త యాజమాన్యం కు ఓనర్ షిప్ మార్పిడి గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం జిన్నింగ్ మిల్లులో మార్కెఫెడ్ ద్వారా కొనుగోలు చేసిన మొక్కజొన్న బస్తాల నిల్వ చేసారు. ఆ మొక్కజొన్న ను ప్రభుత్వం టెండర్ ద్వారా అమ్మటంతో టెండర్ దారుడు మొక్కజొన్న బస్తాలను లారీ ద్వారా. తరలిస్తున్నాడు. తరలిస్తున్న మొక్కజొన్న పంటపై మార్కెట్ ఫీజు వసూలు చేయాలని స్థానిక మార్కెటింగ్ అధికారులనుఆదేశించారు. డీఎంవో తో పాటు సూపర్ వైజర్ ఎన్.శ్రీనివాసరావు, సీహెచ్. లక్ష్మయ్య, ఎస్.కె. మున్నీర్ పాల్గొన్నారు.

## పిల్లి అడ్డు రావటంతో ఆటో ప్రమాదం. ఏడుగురికి గాయాలు, ముగ్గురికి తీవ్ర గాయాలు.

**సత్తుపల్లి ఆగస్టు 25 మీ వార్త అర్ సి:**




మొక్కలు నాటే కార్యక్రమనికి ఆటోలో బయలుదేరిన 10 మంది మహిళా కూలీలకు ఎదురుగా వచ్చిన పిల్లిని తప్పించే క్రమంలో ఆటో డ్రైవర్ షడన్ బ్రేక్ వేయటంతో ప్రమాదం చోటుచేసుకుంది, వేంసూరు మండలం ఎర్రగుంటపాడు సమీపంలో మంగళవారం ఉదయం ఈ ఘటన జరిగింది. స్థానికుల వివరాల ప్రకారం వేంసూరు అంబేద్కర్ నగర్‌కు చెందిన పది మంది ఉత్సాహవంతులైన మహిళా కూలీలు, రాయుడుపాలెం, కల్లూరు గూడెం శివారు ప్రాంతాల్లోని మెట్ట పొలాల్లో మొక్కలు నాటేందుకు ఆటోలో బయలుదేరారు, ప్రయాణం సాఫీగా సాగుతున్న సమయంలో మార్గమధ్యంలో అకస్మాత్తుగా ఒక పిల్లి రోడ్డుపైకి అడ్డురావడంతో పెను ప్రమాదం జరిగింది.డ్రైవర్ అత్యంత అప్రమత్తంగా వ్యవహరించి ఒక్కసారిగా బ్రేక్ వేశారు,ఈ అనూహ్య పరిణామంతో ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఏడుగురికి స్వల్ప గాయాలు, ముగ్గురికి గురికి తీవ్ర గాయాలు అయినవి.ఈ ఘటనలో ఆటోలో ప్రయాణిస్తున్న పిల్లి లలితమ్మ, ఎన్. సంతోషం, నక్క భాగ్యమ్మ, ప్రమీల, పాలపర్తి మరియమ్మ, కొక్కెర గడ్డ రజిని, తోట మణిమ్మ, తోట రాధమ్మ, రమణ తదితర మహిళలకు స్వల్ప గాయాలయ్యాయి, సమాచారం అందుకున్న వెంటనే స్థానికులు మానవతా దృక్పథంతో స్పందించి 108 సిబ్బందికి సమాచారం అందించారు, వేంసూరు 108 అత్యవసర సిబ్బంది క్షణాల వ్యవధిలో సంఘటన స్థలానికి చేరుకుని, గాయపడిన వారందరికీ ధైర్యం చెబుతూ సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి సురక్షితంగా తరలించారు, ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది ఎంతో శ్రద్ధతో క్షతగాత్రులైన మహిళా కూలీలకు మెరుగైన వైద్య సేవలు అందించారు, అందరూ ప్రాణాపాయం నుండి పూర్తిగా సురక్షితంగా బయటపడటంతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు.

## ఏఐటియుసి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శిగా రెండవసారి ఎన్నికైన కార్మిక నేత తోట రామాంజనేయులు.

**సత్తుపల్లి ఆగస్టు 25 మీ వార్త అర్ సి:**



సత్తుపల్లిలో జరిగిన ఏఐటీయూసీ ఖమ్మం జిల్లా మహాసభలో ఏఐటియుసి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శిగా తోట రామాంజనేయులు మరొకసారి ఎన్నికయ్యారు. చిన్న వయసులో విద్యార్థి నాయకుడిగా పనిచేసిన రామాంజనేయులు తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు జరిగిన ఉద్యమంలో అవిరామంగా పోరాడారు. విద్యార్థి ఉద్యమ నేతగా 100కు పైగా సార్లు ఆయన అరెస్టు అయ్యారు. మూడు పదుల వయసులో 2022లో ఏఐటీయూసీ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన తర్వాత ఏఐటీయూసీని నడిపించడంలో సఫలీకృతులైనందున అధినాయకత్వం ఆయనకు రెండవసారి అవకాశం ఇచ్చింది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దాదాపు 4000 మంది రెండవ ఏఎన్ఎం లను ఆయన ఏఐటీయూసీ లోకి తీసుకువచ్చారు. ఖమ్మం జిల్లాలో మున్సిపల్ ఉద్యోగులు, గ్రామపంచాయతీ కార్మికులు, మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్, ఆర్టీసీ వంటి రంగాలలో చేరికలు వచ్చాయి. విద్యార్థి ఉద్యమ నేతగా విద్యార్థుల కొరకు పోరాడిన రామాంజనేయులు అదే స్ఫూర్తితో కార్మికుల కొరకు పోరాటం కొనసాగించడంలో సఫలీకృతుడు అయినందునే రెండవసారి ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైనట్లు సోదర కార్మిక సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## సమస్యలపై సంఘటిత పోరాటాలుతప్ప వేరేదారి లేదు. సెప్టెంబర్1న సదస్సు-ప్రదర్శనకు తరలిరండి.

**- ఐ ఫ్ టీ యు.**




**కొత్తగూడెం ఆగస్టు 25 మీ వార్త ఆర్ సి:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సింగరేణి, మున్సి పల్, కేటిపిఎస్, బిపిఎల్, హెవీవాటర్ ప్లాంట్, ఆరోగ్య, విద్య, ప్రభుత్వరంగ సంస్థల్లో కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ కార్మికులకు కనీసవేతనాలు, చట్టబద్ధ సౌకర్యాలు అమలు చేయడం లేదని కార్మికులకు పనిభారం వివక్షత, వేధింపులు కొనసాగుతున్నాయని, సంఘటిత సంఘటిత రంగంలో ఉన్న కార్మికులు తమ సమస్యల పరిష్కారానికి సమైక్య పోరాటానికి సిద్ధం కావాలని ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి జే. సీతారామయ్య అన్నారు. సెప్టెంబర్ 1న కొత్తగూడెంలో జరిగే సదస్సు.. ప్రదర్శనను జయప్రదం చేయాలని ఆయన ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. సిఆర్ క్లబ్ లో సెప్టెంబర్ 1న జరగనున్నసంఘటిత, సంఘటితరంగ కార్మికుల సద స్సు విజయవంతం కోసం మంగళవారం మున్సిపల్ కార్మికుల అడ్డా,సింగరేణి హెడ్ ఆఫీస్,రామవరంలో కాంట్రాక్టు కార్మికుల సమావేశాలు నిర్వహించారు. కార్యక్రమానికి ఇఫ్ట్ కొత్తగూడెం ఏరియా కార్యదర్శి నెమిల్ల సంజీవ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపల్ కార్మికులు కరోనాకాలంలో ప్రాణాలకు తెగించి ఎంతో సేవలు చేశారని వారి సేవలను గుర్తించినట్లుగా ప్రధాని మోడీ చెప్పిన సన్మానాలు చేశారని నేడు ఆకలిపస్తులతో ఆర్థిక ఇబ్బందులను అనుభవిస్తూ ఎన్నో అవమానాల పాలు అవుతున్నారని పాలకులు వారి సమస్యలు పరిష్కరించకుండా మొండికేస్తున్నారని విమర్శించారు. కార్మికుల మున్సిపల్ రంగంలో అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులను పర్మినెంటు చేయాలని, ఒకటిన జీతాలు చెల్లించాలని, వైద్య సౌకర్యశీ కల్పించాలని, సబ్బులు, నూనెలు, చీపుర్లు, గ్లౌజులు, రైయిన్ కోట్లు ఇవ్వాలని, ఇండ్లులేని వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు గౌని నాగేశ్వరరావు, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి ఎన్ సంజీవ్ శ్రీనివాస్ రాజు, నవీన్, లక్ష్మి, లలిత, సుభద్ర, శంకర్, రవీందర్, సరోజ, పూలమ్మ, నరసమ్మ, వెంకటేశ్వర్లు, కృష్ణ, రవీందర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# కాలుష్య నివారణకు మార్గం మొక్కలు నాటడం.

- ప్రతిరోజు ఒక మొక్కను నాటుదాం పర్యావరణాన్ని పరిరక్షించుదాం.
- వృక్షోబుస్థాపితః
- కాలుష్య నివారణః
- విశ్వ సంరక్షితః
- విశ్వమే జీవకోటి సంరక్షితః
- బడికిల శంకరమ్మ నర్సింగ్ ఆఫీసర్ రామవరం అర్బన్ హెల్త్ సెంటర్





**కొత్తగూడెం ఆగస్టు 25 మీ వార్త ఆర్ సి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్పొరేషన్ పరిధిలోని రామవరం అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ యు పి హెచ్ సి లో హైబ్రిడ్ కొబ్బరి మొక్కలను భారత ప్రధానమంత్రి మన్ కీ బాత్ ప్రశంసకులు మొక్కల రాజశేఖర్ నేతృత్వంలో అభ్యుదయ ప్రజా కవి, తూముల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ పచ్చదనం లో భాగంగా మంగళవారం రోజున హాస్పటల్ సిబ్బంది బడికిల శంకరమ్మ కి రెండు హైబ్రిడ్ కొబ్బరి మొక్కలను అందించడం జరిగినది. ఈ సందర్భంగా బడికిల శంకరమ్మ మాట్లాడుతూ విశ్వ వికాస ప్రకృతి పరిరక్షణ సంరక్షణలో విశ్వంలోని ప్రతి దేశంలో ప్రతి వ్యక్తి తన వంతు కర్తవ్యం గ ప్రతిరోజు ఒక మొక్కను నాటితే మోటారు వాహనాల ద్వారా వస్తున్నపొగ కాలుష్యంతో ప్రజ్వరిల్లుతున్న విశ్వ జీవకోటి విఘాతాన్ని నివారించే దిశగా ఆలోచించాలని అన్నారు. వృక్షో స్థాపిత విశ్వ సంరక్షతో రక్షితః విశ్వ సంరక్షణ కోసం ప్రతి వ్యక్తి పరితపించాలని విశ్వవిగాతం కలుగకుండా చూడాలని దేశాభివృద్ధిలో ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతను నిర్వర్తించాలని ఆకాంక్షించారు. అలాగే ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ఆరోగ్య సిబ్బంది సమష్టిగా పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో సిపిఐ కొత్తగూడెం పట్టణ నాయకులు మాజీ కొత్తగూడెం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాలాజీ నాయక్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ వైద్య సిబ్బంది, నర్సింగ్ ఆఫీసర్ బడికల శంకరమ్మ, ల్యాబ్ టెక్నీషియన్ స్పందన, ఏఎన్ఎం పద్మ, రాజేశ్వరి, కవిత, శ్రీలక్ష్మి, తార, ఆశ వర్కర్లు భవాని, రాజమణి, తదితరులు ఈ మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నేటి తరానికి ఆదర్శ నేత సారంపల్లి మల్లారెడ్డి

- సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కారం పుల్లయ్య..

**దుమ్ముగూడెం ఆగస్టు 25 మీ వార్త ప్రతినిధి:** దుమ్ముగూడెం మండలం తూరుబాక గ్రామంలో అఖిలభారత కిసాన్ సభ జాతీయ నాయకుడు సిపిఎం పార్టీ సీనియర్ నేత అమరజీవి కామ్రేడ్ సారంపల్లి మల్లారెడ్డికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తూ వారి ఆశయాలు, సేవలు, ఆదర్శాలు నేటి తరానికి మార్గదర్శకమని సిపిఎం మండల కార్యదర్శి కారం పుల్లయ్య అన్నారు.
సారంపల్లి మల్లారెడ్డి మృతి కుటుంబానికి కాదు దివ్య పార్టీకి తీరని లోటు అని మీ సందర్భంగా చేశారు. ఇక మన మధ్య భౌతికంగా లేకపోవడం బాధాకరమని, ఆయన మరణం ప్రజా ఉద్యమాలకు, రైతాంగ పోరాటాలకు తీరని లోటని కారం పుల్లయ్య పేర్కొన్నారు. ఆయన సిపిఎం పార్టీలో అనేక ఉద్యమాల పోరాటాల్లో ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ నుండి 1964 సిపిఎం పార్టీ ఏర్పాటైన తర్వాత కామ్రేడ్ మల్లారెడ్డి జీవితాంతం పేదలు, రైతులు, కార్మికులు, కష్టజీవుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడారని తెలిపారు. ప్రజా సమస్యలను తన సమస్యలుగా భావించి, నిరంతరం రైతుల సమస్యలు పరిష్కారం కోసం అణగారిన వర్గాల హక్కుల కోసం ఎన్నో ఉద్యమాలు, పోరాటాలు నిర్వహించిన గొప్ప నాయకుడు సారంపల్లి మల్లారెడ్డి అని కొనియాడారు. అధికారం, పదవులు, వ్యక్తిగత ప్రయోజనాల కంటే ప్రజా ప్రయోజనాలకే ప్రాధాన్యతనిస్తూ నిస్వార్థంగా పనిచేసిన ఆయన జీవితం నేటి తరానికి ఆదర్శప్రాయ మన్నారు. రైతాంగ సమస్యలపై, వ్యవసాయ రంగ పరిరక్షణపై, కష్టజీవుల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటాలు ఎప్పటికీ మరువలేనివని అన్నారు. ప్రజల మధ్య ఉంటూ వారి కష్టాలను తెలుసుకుని, సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఉద్యమించిన మల్లారెడ్డి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు మనం అందించే నిజమైన నివాళి అని కారం పుల్లయ్య పేర్కొన్నారు. మల్లారెడ్డి భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన ఆలోచనలు, ఆశయాలు, ఉద్యమ స్ఫూర్తి ప్రజల్లో ఎప్పటికీ సజీవంగానే ఉంటాయని అన్నారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ రైతులు, కార్మికులు, పేదలు, కష్టజీవుల హక్కుల కోసం మరింత ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.సారంపల్లి మల్లారెడ్డి గారి ఉద్యమ జీవితం, ప్రజా సేవ, పోరాట స్ఫూర్తి నేటి తరానికి చిరస్థాయిగా నిలిచిపోతాయని, ఆయన ఆశయ సాధన కోసం నిరంతరం కృషి చేస్తామని కారం పుల్లయ్య స్పష్టం చేశారు.ప్రజా ఉద్యమాల యోధుడు సారంపల్లి మల్లారెడ్డి కి సిపిఎం మండల కమిటీ తరఫున ఘన నివాళులు అర్పిస్తున్నామని కారం పుల్లయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు బొల్లి సత్యనారాయణ, సాయిబాబు, రాజు, శ్రీను, వెంకన్న, పుల్లన్న, కృష్ణ, ఖాదర్ బాబు, దివాకర్, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ వర్గాల హక్కుల కోసం జీవితకాలం పోరాడిన వ్యక్తి బిందెశ్వర్ ప్రసాద్ మండల్ యాదవ్.

- మండల్ జయంతి వేడుకలలో మల్లి బాబు యాదవ్.



**కామేపల్లి ఆగస్టు 25 మీ వార్త ప్రతినిధి:** బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల అభ్యున్నతి కోసం, జీవితకాలం పోరాడి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలలో 27% రిజర్వేషన్ సాధించి పెట్టిన వ్యక్తి బిందెశ్వర్ ప్రసాద్ మండల్ యాదవ్ కి గౌరవ సూచికంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు భారతరత్న బిరుదు ఇచ్చి, వారి జయంతిని అధికారికంగా నిర్వహించాలని డిసిసిబి డైరెక్టర్, అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవాధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్ డిమాండ్ చేశారు. కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో బిందెశ్వర ప్రసాద్ మండల్ యాదవ్ 108వ, జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ బిందెశ్వర ప్రసాద్ మండల్ యాదవ్ బీహార్ లోని అత్యంత ధనిక యాదవ జమీందారీ కుటుంబంలో 1918 ఆగస్టు 25న జన్మించారని, జమీందారీ కుటుంబంలో పుట్టినప్పటికీ సోషలిస్టు భావాలతో నాటి అగ్రకుల భావాలను వ్యతిరేకించి, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం, అధికార పార్టీలో ఎంపీగా ఉన్నప్పటికీ, బీసీల కోసం ప్రతిపక్ష పాత్ర పోషించి పోరాడినరని, బీహార్ రాష్ట్రానికి 7వ, ముఖ్యమంత్రిగా పనిచేసి, అనేక విప్లవాత్మక సంస్కరణలు చేపట్టారని, ఆ తర్వాత అధికార పార్టీలో కేంద్ర మంత్రిగా పనిచేసే దేశం మొత్తం నలుమూలల పర్యటించి బలహీనవర్గాలు అనుభవిస్తున్న దుస్థితి చూసి, కలత చెంది 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని నివేదిక అందజేయడం జరిగిందని తెలిపారు. 1965 లో తన నియోజకవర్గంలోని పామా అనే గ్రామంలో దళితులపై బలహీనవర్గాలపై పోలీసులు భూస్వాములు ప్రోత్సాహంతో దౌర్జన్యంగా వారిపై దాడి చేసి శారీరక చిత్ర హింసలు పెడితే, శాసనసభలో దానిపై మాట్లాడకూడదని అధికార పార్టీ విప్ జారీ చేస్తే,వెంటనే పార్టీకి రాజీనామా చేసి సొంతంగా సోషలిస్టు రాజకీయ పార్టీ పెట్టి రాజకీయాల్లో కొత్తవరవడిని తీసుకొచ్చి ప్రజల కోసం పోరాడిన మహానుభావుడు ఇచ్చిన నివేదిక ప్రకారం ఈ రోజు మనం హక్కులను అనుభవిస్తూ ఉన్నామని మల్లి బాబు యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీల నాయకులు పాటిబండ్ల ప్రసాద్, బాదావత్ నాగరాజు, తురక బిక్షం మధ్యాహ్నపు వెంకన్న, అయూబ్, చల్ల మల్లయ్య దేరంగుల రామారావు, మేకల లక్ష్మీనారాయణ, దుద్దుకూరి వెంకన్న, రాములు, శంకర్, దస్రు, తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్లు బలహీనపరిచే కుట్రలను దళిత వర్గాలు తిప్పి కొట్టాలి.

**సత్తుపల్లి ఆగస్టు 25 మీ వార్త టౌన్ రిపోర్టర్:** సత్తుపల్లి పట్టణ కేంద్రంలో చాకలి ఐలమ్మ భవన్లో బి హెచ్ పి ఎస్, సత్తుపల్లి వేంసూరు మండలాల సమావేశం భాస్కర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి యంగల ఆనందరావు మాట్లాడుతూ రిజర్వేషన్ అనేది ఎవరైనా ప్రభుత్వం ఇచ్చే ఉచిత కానుక కాదని శతాబ్దాలుగా వివక్షత అంటరానితనం సామాజిక బహిష్కరణ విద్య, ఉద్యోగ అవకాశాల నుంచి దూరంగా ఉంచబడిన దళితులు వెనుకబడిన వర్గాల సమాన అవకాశాలు కల్పించేందుకు రాజ్యాంగం కల్పించిన సామాజిక సాధనమని కుల వ్యవస్థను నిర్మూలించకుండా రిజర్వేషన్లు రద్దు చేయాలని కోరడం అంటే సామాజిక అసమానతలు కొనసాగించడమే రిజర్వేషన్లపై దేశవ్యాప్తంగా జరుగుతున్న చర్చలు ఒక విషయం స్పష్టంగా ఉంది కుల వివక్షత పూర్తిగా అంతరించకుండా సామాజిక న్యాయ విధానాలు బలహీనపరచకూడదని రిజర్వేషన్లు సమీక్షించాలని పేరుతో వాటి ప్రాతిపదికను దెబ్బతీయటం కుల ఆధారిత అసమానతలను కేవలం ఆర్థిక సమస్యగా చూపించడం ప్రమాదకరమని రిజర్వేషన్లకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో ప్రచారంలో యువతను తప్పుదోవ పట్టించే ప్రయత్నం కూడా అడ్డుకోవాలని మెరిట్ పేరుతో సామాజిక వెనుకబడి తనాన్ని దాసిపెట్టడం సరికాదని ఆయన అన్నారు అవకాశాలు సమానంగా లేని సమాజంలో పోటీలు మాత్రమే సమానంగా ప్రకటించడం నిజమైన సమానత్వం కాదని అందువల్ల రిజర్వేషన్లు బలహీనపరిచే ప్రతి ప్రయత్నాన్ని ప్రజాస్వామ్య బద్దలు ప్రశ్నించాలని రాజ్యాంగంలోని సామాజిక న్యాయస్ఫూర్తిని కాపాడాలని దళితులు ఆదిమవాసులు బీసీలు మైనార్టీలు ప్రజాస్వామ్యవాదులు ఐక్యంగా నిలబడి రిజర్వేషన్లు పరీక్షించాలని రిజర్వేషన్ రక్షణతో పాటు ప్రభుత్వ రంగ ఉద్యోగాల పెంపు విద్యాసంస్థల విస్తరణ బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ దళిత సప్లై నిధుల సమర్థ వినియోగం భూహక్కులు న్యాయమైన విద్య మరియు ఉపాధి అవకాశాల కోసం కేంద్ర ప్రభుత్వం



చర్యలు తీసుకోవాలని రిజర్వేషన్లపై దాడిని అంటే సామాజిక న్యాయం పై దాడి రాజ్యాంగ పరిరక్షణ కోసం రాబోయే రోజుల్లో దళితులు మరింత ఉద్యమాలకు సన్నద్ధం కావాలని ఆనందరావు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డిహెచ్ పిఎస్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి యామాల గోపాలరావు, సత్తుపల్లి నియోజకవర్గ కన్వీనర్ తడికమల్ల యోబు, జిల్లా నాయకులు వేము రాంబాబు, పెరుమాళ్ళపల్లి ప్రకాశరావు, గుండె పొంగు మహేష్, కే రామలక్ష్మి, తడికమళ్ళ రాధా, కాంపల్లి మరియమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఇంటి స్థలం కోసం జైలు భరో కైనా సిద్ధం






**– జర్నలిస్టుల పాదయాత్రకు ప్రెస్ క్లబ్, పార్టీల సంఘీభావం**

**కారేపల్లి ఆగస్టు 25 మీ వార్త ప్రతినిధి:** ఇండ్లు, ఇండ్ల స్థలాల కోసం జర్నలిస్టుల కదం తొక్కారు. టీడబ్ల్యూజెఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్రం కారేపల్లి చేరుకుంది. కారేపల్లి జర్నలిస్టులు పాదయాత్రకు ఆపూర్వ స్వాగతం లభించింది. కొమరం భీం సెంటర్ లో కొమరం భీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించి ప్రారంభించిన పాదయాత్రకు కారేపల్లి ప్రెస్ క్లబ్ సంఘీభావం ప్రకటించింది. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు భీమవరపు శ్రీనివాసరావు సంఘీభావం ప్రకటించి మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల కోసం పాదయాత్ర కు శ్రీకారం చుట్టటం అభినందనీయమన్నారు. యూనియన్లకు అతీతంగా ఇండ్ల స్థలాల పోరాటంలో భాగస్వాములు కావాలని కోరారు. సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శ కే.నరేంద్ర, ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు వజ్జా రామారావు సంఘీభావం తెల్పి జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్ల సాధనకు అండగా ఉంటామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి బానోత్ రాంమ్మూర్తి, తోటకూరి రాంబాబు, ఇమ్మడి తిరుపతిరావు, అడ్డగొడ ఐలయ్య, దిశ కమిటీ సభ్యురాలు దారావత్ హేమలత లు మాట్లాడుతూ వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ నేతృత్వంలో మండల విలేకరులకు ఇండ్ల స్థలాల సాధిస్తామన్నారు. బీఆర్ఎస్ నాయకులు హన్మకొండ రమేష్, రావూరి శ్రీనివాసరావు, బత్తుల శ్రీనివాసరావు, అజ్మీర వీరన్న లు మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. సీపీఐ నాయకులు బోళ్ల రామస్వామి, సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ నాయకులు గుమ్మడి సందీఫ్, గుగులోత్ తేజా, న్యూడెమోక్రసీ నాయకులు భూక్య శివానాయక్, అంబేదర్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు ఆదెర్ల రాములు, బీఎస్పీ జిల్లా నాయకులు దామళ్ల సత్యనారాయణలు మాట్లాడుతూ జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్ల సాధన పోరాటంలో వెన్నంటె ఉంటామన్నారు. పాదయాత్ర బస్టాండ్ సెంటర్ లో మహాత్మగాంధీ విగ్రహం, అంబేద్కర్ సెంటర్లో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేస్తూ తహసీల్దార్ కార్యాలయం వరకు సాగింది. ఈసందర్భంగా తహసీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లు, ఎంపిడీవో పద్మ లకు వినతిప్రతాలు అందజేశారు. ప్రభుత్వ పరంగానే కాకుండా ప్రత్యేక చొరవతో ఇండ్లస్థలాలు సమస్య పరిష్కరించాలని అధికారులను కోరారు.

**– జాగ కోసం జైల్ భరో కైనా సిద్ధం.**

జర్నలిస్టుల ఇండ్ల జాగా కోసం జైల్ భరో కైనా సిద్దంని, జర్నలిస్టుల న్యాయమైన ఇండ్ల స్థలాల పోరాటం మహత్తరమైందని టీడబ్ల్యూజెఎఫ్ జిల్లా అధ్యక్షకార్యదర్శులు ఖదీర్, కే.శ్రీనివాసరెడ్డి, సాగర్ లు అన్నారు. పాదయాత్రను ఉద్దేశించి వారు మాట్లాడుతూ జర్నలిస్టుల పాదయాత్రం పార్టీలు, ప్రభుత్వాలకు వ్యతిరేకంగా కాదని, సమస్యను పాలకుల దృష్టికి తీసుకరావటం, ప్రజాపాలకులపై ఒత్తిడి తేవటానికేనన్నారు. ఎన్నో ఏండ్లుగా ఇండ్ల స్థలాల సాధనకు కోసం పోరాటాలు చేస్తున్నాము. ఇక ఈ పోరాటం ఇండ్ల స్థలాలు సాధించేవరకు విశ్రమించదన్నారు. పాదయాత్ర ఉత్సహభరితంగా సాగింది. ఇల్లందు ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు సంఘీబావం ప్రకటించి పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో కారేపల్లి ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు తేళ్ల శ్రీనివాసరావు, కోశాధికారి పాలిక శ్రీను, పగడాల నాగేశ్వ రావు, టీడబ్ల్యూజేఎఫ్ మండల నాయకులు బోద అశోక్, భాగం నాగేశ్వరరావు, గుడెల్లి శ్రీనివాసరావు, తోగల సతీష్, దమ్మాలపాటి కృష్ణ. జిల్లా నాయకత్వం పాల్గొంది.

# పర్యావరణ పరిరక్షణకై మొక్కలు నాటాలి

**– పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం**

**– ఎంపీడీవో బి పద్మ.**

**కారేపల్లి ఆగస్టు 25 మీ వార్త ప్రతినిధి:** పర్యావరణ పరిరక్షణకై ప్రతి ఒక్కరూ ఖాళీ ప్రదేశాలలో మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత చేపట్టాలని ఎంపీడీవో బి పద్మ అన్నారు. సింగరేణి మండలం అప్పాయిగూడెం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో అధికారుల వన మహోత్సవ కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపు, గ్రామాన్ని పరిశుభ్రంగా ఆహ్లాదకరంగా తీర్చిదిద్దే లక్ష్యంతో గ్రామంలో వివిధ ప్రాంతాల్లో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు గ్రామస్థులు కలిసి మొక్కలు నాటి, వాటి సంరక్షణ బాధ్యతను ప్రతి ఒక్కరూ తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ పరిసరాల పరిశు భ్రత తోనే ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని దీనిలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం మాత్రమే కాకుండా, వాటికి క్రమం తప్పకుండా నీరు అందిస్తూ సంరక్షించి, అవి పెద్దవయ్యే వరకు బాధ్యతగా కాపాడాలని పిలుపునిచ్చారు. పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో చెట్లు ఎంతో కీలక పాత్ర పోషిస్తాయని, చెట్ల వల్ల స్వచ్ఛమైన గాలి, నీడ, వర్షపాతం సమతుల్యతతో పాటు భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణం అందుతుందని తెలిపారు. గ్రామంలో పచ్చదనం పెంచేందుకు ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి, దాని సంరక్షణ బాధ్యత తీసుకోవాలని కోరారు. అలాగే గ్రామ పంచాయతీ పరిధిలో ఖాళీ ప్రదేశాలు, రహదారుల వెంట, ప్రభుత్వ కార్యాలయాల పరిసరాలు మరియు ఇతర అనుకూల ప్రాంతాల్లో విస్తృతంగా మొక్కలు నాటి వాటిని సంరక్షించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ దండు ప్రవీణ్ మాట్లాడుతూ, గ్రామంలో పచ్చదనం పెంపునకు గ్రామ పంచాయతీ తరపున అవసరమైన చర్యలు చేపడుతున్నామని, నాటిన ప్రతి మొక్కను సంరక్షించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దండు ప్రవీణ్, ఏపీవో అప్పారావు, ఈసీ సుధీర్, పంచాయితీ కార్యదర్శి కృష్ణవేణి, బిఎఫ్టి వసంత్, వీఓఏ బాలకృష్ణ, మేట్ అజ్మీరా, సురేష్, పంచాయతీ సిబ్బంది, వేజ్ సీకర్స్ తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా యూత్ కాంగ్రెస్ నిరసనలో పాల్గొన్న కాక రమేష్ యూత్ కాంగ్రెస్ శ్రేణులు.

**అశ్వరావుపేట ఆగస్టు 25 మీ వార్త ఆర్ సి వనమాల శ్రీనివాసరావు:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూత్ ప్రెసిడెంట్ చీకటి కార్తీక్ ఆధ్వర్యంలో తెలంగాణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆదేశాల మేరకు ఢిల్లీ లోని నీట్ పేపర్ లీకేజీ మీద శాంతియుతంగా నిరసన చేస్తున్న విద్యార్థుల మీద అక్రమంగా, క్రూరమైన, నియంతృత్వ ధోరణిలో జరిపిన పెలెట్ గన్ దాడిని నిరసిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్ ఆధ్వర్యంలో కొత్తగూడెం జిల్లా కేంద్రంలో రైల్వే స్టేషన్ ఆవరణలో కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలనీ పెద్ద ఎత్తున యూత్ కాంగ్రెస్ శ్రేణులు పాల్గొని మానవహారం చేసి,నిరసన ద్వారా స్లోగన్స్ చేస్తూ, రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీ విద్యార్థులకు అండగా నిలబడుతుందని తెలిపారు. జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ చీకటి కార్తీక్ మాట్లాడుతూ విద్యార్థుల పైన ఇటువంటి చర్య సరైనది కాదని,ఇటువంటి ధోరణి దేశ భవిష్యత్తు కి ప్రమాదమని ఇటువంటి చర్యలకు పాల్పడిన కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలనీ డిమాండ్ చేశారు, ఇటువంటి చర్యలను యూత్ కాంగ్రెస్ ద్వారా తీవ్రంగా ఖండిస్తూ, భవిష్యత్తులో ఇలాంటి హేయమైన చర్యలపై దేశ వ్యాప్తంగా యూత్ కాంగ్రెస్ పోరాటాలను ఉధృతంగా చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పాలకుర్తి సుమిత్,దమ్మపేట యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కాక రమేష్, ములకలపల్లి యూత్ అధ్యక్షులు కొడిమే వంశీ, అశ్వారావుపేట అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ వీర్రాజు, చంద్రుగొండ వైస్ ప్రెసిడెంట్ ఇమ్రాన్, యువజన నాయకులు పొట్ట శివాజీ, కాక సాయి, శివనాగరాజు, గౌతమ్, యుగంధర్,ఆదినారాయణ యూత్ కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## దమ్మపేటలో నేను సైతం చేయూత - విద్యా యాత్ర

**– (మన ఎమ్మెల్యే– మన బడి) మల్లారం ఎంపీపీ ఎస్ పాఠశాలలో విద్యా నాణ్యతను పరిశీలించి, అభివృద్ధి పనులకు నిధులు కేటాయించిన ఎమ్మెల్యే జారే.**

**దమ్మపేట ఆగస్టు 25 మీ భర్త ఆర్ సి వనమాల శ్రీనివాసరావు:** అశ్వారావుపేట నియోజకవర్గం, దమ్మపేట మండల పరిధిలోని మల్లారం గ్రామంలో 'నేను సైతం చేయూత' కార్యక్రమంలో భాగంగా లివిద్యా యాత్ర -మన ఎమ్మెల్యే - మన బడి కార్యక్రమాన్ని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లారం గ్రామంలోని ఎంపీపీఎస్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థుల విద్యా విధానాన్ని, అభ్యసన నైపుణ్యాలను విద్యా నాణ్యతను నిశితంగా పరిశీలించారు. అనంతరం విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచడానికి ఉపాధ్యాయులకు పలు ముఖ్యమైన సూచనలు చేశారు. పాఠశాల పరిసరాలను క్షుణ్ణంగా తనిఖీ చేసిన ఆయన, విద్యార్థుల భద్రత దృష్ట్యా తక్షణమే ప్రహరీ గోడ నిర్మాణాన్ని శాంక్షన్ చేయడంతో పాటు పాఠశాల భవన అత్యవసర మరమ్మతుల రిపేర్ వర్క్స్ కోసం ప్రత్యేక గ్రాంట్ కేటాయించారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన మౌలిక వసతులు అందించడమే తమ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ఎమ్మెల్యే ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, స్థానిక ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## అఖిల భారత యూవజన సమాఖ్య ఎఐవైఎఫ్ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి.

**– ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్ కే ఫహీమ్ దాదా.**



**కొత్తగూడెం ఆగస్టు 25 మీ వార్త ఆర్ సి:**

కొత్తగూడెం శేషగిరి భవన్ లో ఎఐవైయఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం జిల్లా కార్యదర్శి ఫహీమ్ దాదా మాట్లాడుతూ అఖిల భారత యూవజన సమాఖ్య దేశవ్యాప్తంగా దేశ సమగ్ర సమైక్యతను పరిరక్షించడానికి సమరశిల ఉద్యమాలు నిర్వహిస్తున్న సంఘం ఎఐవైఎఫ్. భరతదేశ భవిష్యత్తు అభివృద్ధిలో ఎఐవైఎఫ్ పాత్ర చాలా ముఖ్యమైనదాని, అఖిల భారత యూవజన సమాఖ్య 1959 మే 3వ తేదీన ఆవిర్భవించింది దేశం కోసం ప్రాణర్పణ చేసిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్, చంద్రశేఖర్ అజాద్, అల్లూరి సీతారామరాజు లాంటి అమరవీరుల వరసత్వాన్ని పనికిపుచ్చుకొని యూవజన హక్కుల సాధనకై, సామజిక అభివృద్ధికై పాటుపడుతూ యూవజన ఉద్యమాలను ముందుకు కొనసాగిస్తుందని, యువతరంలో ప్రగతిశీల అభ్యుదయ దేశ భక్తి, లౌకిక ప్రజాస్వామిక, నైతిక విలువలను మానవత్వాన్ని నింపడానికి నిరంతరం ఎఐవైఎఫ్ పాటుపడుతుందని, పనిహక్కు ప్రాథమిక హక్కుగా గుర్తించాలని, సమగ్ర యూవజన విధానం కోసం,విద్య కోసం, ప్రకృతి సంపద ప్రజలకే దక్కాలని ఎఐవైఎఫ్ సమారశాంఖంపూరించడానికి ఈ నెల 27న శేషగిరి భవన్ కొత్తగూడెం లో నిర్మాణ మహాసభలు జరుపుకున్నామని యూవకులు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభను జయప్రదం చేయాలనీ ఫహీమ్ దాదా కోరారు. ఈ కార్యక్రమంలో ఎఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.కె, ఖయ్యూమ్, నాయకులు జావీద్, కొయ్యడ రవి, రామకృష్ణ, బన్ను, శివ, చిన్ను, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## సిహెచ్ కృష్ణవేణి ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం.



**దుమ్ముగూడెం ఆగస్టు 25 మీ వార్త ప్రతినిధి:** ప్రభుత్వ జూనియర్ కళాశాల దుమ్ముగూడెం నందు ప్రభుత్వ ఆదేశానుసారం ఎన్ఎస్ఎస్ స్థానిక ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ వారి సిబ్బంది ఆధ్వర్యంలో వనమహోత్సవ కార్యక్రమం ఘనంగా కనుల పండుగగా జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మేడం సిహెచ్ కృష్ణవేణి మొదటగా మొక్కను నాటినారు తర్వాత ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ కమల మేడం మొక్కను నాటినారు, తర్వాత ప్రిన్సిపల్ మేడం కృష్ణవేణి విద్యార్థులను ఉద్దేశించి ఈరోజు ప్రభుత్వ ఆదేశానుసారం ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగినదని విద్యార్థులు తల ఒక మొక్కను విధిగా నాటి వాతావరణ కాలుష్యాన్ని నివారించడానికి కృషి చేయాలని తెలియజేశారు. మొక్కలు నాటడం వల్ల స్వచ్ఛమైన గాలి నీరు దొరుకుతాయని వర్షాలు పుష్కలంగా కురుస్తాయని చాలా ఉపయోగాలు ఉన్నాయని తెలియజేశారు. అదే విధంగా ఎఫ్ఆర్ఓ కమల మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఇళ్లల్లో మొక్కలు నాటాలని వాటిని మంచిగా పెరిగేలాగా శ్రద్ధ వహించాలని అదేవిధంగా అడవుల వలన కలిగే లాభాలను తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు డిఆర్ఓ సుజాత, ఎఫ్ ఎస్ ఓ ఆదినారాయణ, ఖలీద్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్స్ ఆల్ రెయిన్, స్టాప్ బేస్ వాచర్స్ పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన అదనపు జిల్లా వైద్యాధికారి డా. సైదులు.





**దుమ్ముగూడెం ఆగస్టు 25 మీ వార్త ప్రతినిధి:** దుమ్ముగూడెం మండలం, నర్సాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అనంతరం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆవరణంలో మొక్కలు నాటారు. పి హెచ్ సి వైద్యాధికారిని పావని రెడ్డి ని పి.హెచ్.సి లో గల పలు సమస్యలు అడిగి తెలుసుకున్నారు, సిబ్బంది సమయపాలన పాటించాలని, పి.హెచ్.సి ఆవరణం లో శ్రమదానం కార్యక్రమం నిరహించాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని వీరు కోరారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం మాజీ జడ్పిటిసి సభ్యులు, అన్నే సత్యనారాయణమూర్తి (సత్యాలు), పూజారి సూర్య చంద్రరావు, పి. హెచ్ .సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ బి ఆర్ఎస్ నేత తాజుద్దీన్ మృతి పట్ల సంతాపం

- జిల్లా మైనార్టీ సెల్ నేత షేక్ గౌసుద్దీన్.




**కారేపల్లి ఆగస్ట్ 25 మీ వార్త ప్రతినిధి:** బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లా ముస్లిం మైనారిటీ విభాగం అధ్యక్షులు మహమ్మద్ తాజుద్దీన్ గ గుండెపోటుతో మరణించడంతో బీఆర్ఎస్ పార్టీ జిల్లా మైనార్టీ నాయకులు షేక్ గౌసుద్దీన్ మంగళవారం సంతాపం తెలిపారు. కారేపల్లి లో ఆయన మాట్లాడుతూ మహమ్మద్ తాజుద్దీన్ మరణం చాలా బాధాకరం అని అన్నారు, బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి చాలా కృషి చేశారని ఆయన మరణం బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటు అన్నారువారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని దైవాన్ని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు.

## మాంటిస్సోరి స్కూల్‌లో ఘనంగా ఓనం వేడుకలు.

- కేరళ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా ఓనం.



**కారేపల్లి ఆగస్టు 25 మీ వార్త ప్రతినిధి:**

మండల కేంద్రమైన కారేపల్లి మాంటిస్సోరి స్కూల్‌లో మంగళవారం ఓనం పండుగను ఘనంగా నిర్వహించారు. కేరళ సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టేలా నిర్వహించిన వేడుకలు విద్యార్థులు, తల్లిదండ్రులను ఆకట్టుకున్నాయి. చిన్నారులు, ఉపాధ్యాయుల ఓనం సంప్రదాయ వేషధారణతో ఆకట్టుకున్నారు. పండుగ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి ఓనం విశిష్టతను ప్రిన్సిపాల్ మినీ జోజో విద్యార్థులకు వివరించారు. ఓనం కేరళ ప్రజల అతిపెద్ద సంప్రదాయ పండుగల్లో ఒకటన్నారు. కులమతాలకు అతీతంగా ప్రజలంతా కలిసిమెలిసి ఆనందంగా జరుపుకునే పండుగగా ఓనం అని తెలిపారు. మహాబలి చక్రవర్తి తన ప్రజలను చూసేందుకు ప్రతి సంవత్సరం ఓనం సందర్భంగా వస్తాడనే విశ్వాసంతో ఈ పండుగను జరుపుకుంటారని వివరించారు. పంటలు చేతికొచ్చే సమయంలో ప్రకృతికి కృతజ్ఞతలు తెలియజేస్తూ జరుపుకునే పంట పండుగగానూ ఓనంకు ప్రత్యేక ప్రాధాన్యం ఉందన్నారు. వివిధ రాష్ట్రాల సంస్కృతి, సంప్రదాయాలు, పండుగల విశిష్టతను విద్యార్థులు తెలుసుకోవడం ద్వారా జాతీయ సమైక్యత భావన పెంపొందుతుందని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాంటిస్సోరి అధ్యాపకులు, సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అశ్వారావుపేట మండలం ఉట్లపల్లిలో 'వన మహోత్సవ' కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే జారే.

**అశ్వరావుపేట ఆగస్టు 25 మీ వార్త ఆర్ సి వనమాల శ్రీనివాసరావు:**



అశ్వారావుపేట మండలం ఉట్లపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో వనమహోత్సవ కార్యక్రమం ఓ పండుగ వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఉట్లపల్లి అటవీ శాఖ,ప్రజాప్రతినిధులతో పాటు పలు శాఖల అధికారులు భాగమయ్యారు. పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచే లక్ష్యంతో అధికారులు, సిబ్బంది భాగస్వామ్యంతో మొక్కల పెంపకం ప్రాముఖ్యతను తెలియజేశారు. గ్రీన్ ఇండియా కలను నెరవేర్చే దిశగా గ్రామ ప్రజలు, స్థానికులు ముందడుగు వేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మొక్కలు నాటి 'వన మహోత్సవ' కార్యక్రమం కు ప్రోత్సాహం కలిగించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నాటిన ప్రతి మొక్కను భవిష్యత్ తరాలకు ప్రాణవాయువును అందించే జీవనదాతగా భావించి, పొత్తిళ్లలో పెట్టుకుని కాపాడుకున్నంత అపురూపంగా వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఎస్.లక్ష్మి కుమారి రామకృష్ణ, ఆత్మ కమిటీ చైర్మన్ వీరభద్రం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సత్యనారాయణ, ఎంపీవో రామ్ రెడ్డి, జూపల్లి ప్రమోద్, కౌన్సెలర్ హరిబాబు, దివాకర్, కోలా లక్ష్మి నారాయణ, కాసాని పద్మ శేఖర్, అడవి శాఖ అధికారులు వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి రోజు ప్రజా పాలనసానుకూలంగా పరిష్కారం అయ్యే సమస్యలు పెండింగ్ లో ఉంచొద్దు అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే జారె.



**గండుగులపల్లి ఆగస్టు 25 మీ వార్త ఆర్ సి వనమాల శ్రీనివాసరావు:** క్యాంపుకార్యాలయంలో ప్రతిరోజు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ నిర్వహించే ప్రతి రోజు ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా అశ్వారావుపేట నియోజకవర్గంలో ఐదుమండలాల నుంచి వచ్చిన ప్రజల సమస్యలపై దరఖాస్తులు స్వీకరించి పరిష్కారం అయ్యే సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఫోన్ ద్వారా ఆదేశించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ఐదు మండలాల (అశ్వారావుపేట, దమ్మపేట, ములకలపల్లి, చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి) నుంచి విచ్చేసిన ప్రజలతో నేరుగా మాట్లాడి,సమస్యలపై అర్జీలను స్వీకరించారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూసి, ప్రజల సమస్యలను నిర్ణీత సమయావధిలో వేగంగా పరిష్కరించాలని అధికారులకు స్పష్టం చేశారు.

## ముచ్చర్ల రామస్వామి గుట్ట వద్ద మొక్కలు నాటిన సర్పంచ్ లూసీ.



**కామేపల్లి ఆగస్టు 25 మీ వార్త ప్రతినిధి:** కామేపల్లి మండలం ముచ్చర్ల రామస్వామి గుట్ట వద్ద వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ ఆధ్వర్యంలో మంగళవారం వివిధ రకాల మొక్కలను నాటారు. నాటిన మొక్కలకు నీళ్లు పోసి రక్షణ కవచాలను ఏర్పాటు చేశారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలని కోరారు. అనంతరం డ్రైడే -ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా మురికి నీటి గుంటలలో క్లోరినేషన్ చేశారు. సీసీ రోడ్ పనులను సర్పంచ్ లూసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పి.అనురాధ, వై ద్య సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మల నాగేశ్వరావును మర్యాద పూర్వకంగా కలసిన ఖమ్మం హోల్ సేల్ ఫ్రూట్ మర్చంట్ వెల్ఫేర్ యూనియన్.



**ఖమ్మం ఆగస్టు 25 మీ వార్త ప్రతినిధి:** ఖమ్మం హోల్ సేల్ ఫ్రూట్ మర్చంట్ వెల్ఫేర్ యూనియన్ వారు మంత్రి తుమ్మల నాగేశ్వరావును క్యాంప్ ఆఫీస్ కలిసి ఫ్రూట్ మార్కెట్ కోసం స్థలం, మార్కెట్ నిర్మాణానికి కావలసిన నిధులు మంజూరు చేసిన సందర్భంగా సన్మానించి ధన్యవాదాలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి ఫ్రూట్ మార్కెట్ నిర్మాణం మూడు నుండి ఐదు నెలలు పూర్తి చేయాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వి హనుమంతరావు వారిని, వైస్ చైర్మన్ తల్లాడ రమేష్ చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులందరూ పాల్గొనడం జరిగింది. మంత్రి సన్మానించిన వారిలో యూనియన్ కమిటీ అధ్యక్షులు గరగ శ్రీనివాస్, అధ్యక్షులు షేక్ జానీ మియా, ఉపాధ్యక్షులు షేక్ అబ్దుల్ నబి, ప్రధాన కార్యదర్శి ఏటుకూరు శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శి ఎన్ వెంకటేశ్వర్లు, కోశాధికారి ఎండి ఉస్మాన్ అలీ, సలహాదారులు ఏ. మల్లికార్జున రావు, కమిటీ సభ్యులు షేక్ కరీం, షేక్ ఖాసిం లు పాల్గొన్నారు.

## మద్దులపల్లి లో ఇంటింటా మొక్కలు పంపిణీ.

- మొక్కలు నాటిన సర్పంచ్ నాగమణి, కార్యదర్శి విక్రమ్.






**కామేపల్లి ఆగస్టు 25 మీ వార్త ప్రతినిధి:** కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రామంలో సర్పంచ్ పడిగ నాగమణి,పంచాయతీ కార్యదర్శి కె.విక్రమ్ ఆధ్వర్యంలో మంగళవారం వన మ హోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా గ్రామస్తులకు ఇంటింటా వివిధ రకాల పచ్చని మొక్కలు పంపిణీ చేశారు. అనంతరం స్మశాన వాటికలో మొక్కలు నాటారు.నాటిన మొక్కలకు నీళ్లు పోసి రక్షణ కవచాలను ఏర్పాటు చేసి మాట్లాడారు. పర్యావరణ సమతుల్యత సాధించడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని కోరారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించి పచ్చదనాన్ని మరింతగా పెంపొందించేందుకు తోడ్పడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ బావ్ సింగ్, ఫీల్డ్ అసిస్టెంట్ పడిగ ముత్తిలింగం, పంచాయతీ సిబ్బంది, మహిళలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటిన పంచాయతీ పాలకవర్గం.



**దమ్మపేట ఆగస్టు 25 మీ వార్త ఆర్ సి వనమాల శ్రీనివాసరావు:** దమ్మపేట గ్రామ పంచాయతీ పాలకవర్గం పచ్చదనాన్ని పెంపొందించేందుకు ప్రధాన రహదారి డివైడర్ పై మంగళవారం మొక్కలు నాటే కార్యక్రమంను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు మాట్లాడుతూ.. పర్యావరణాన్ని పరిరక్షించడం, కాలుష్యాన్ని తగ్గించడం మరియు భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించడం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. కేవలం మొక్కలు నాటడమే కాకుండా, మొక్కలకు నీరు పోస్తూ రక్షించే బాధ్యతను కూడా పంచాయతీ సిబ్బందిచే చేయిస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, కార్యదర్శి బండి అనంత్ కుమార్, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, దారా రాము, రూపా రాంబాబు, ఉయ్యాల లక్ష్మీనారాయణ, పసుమర్తి కుసుమాంబ, చిన్నశెట్టి నాగలక్ష్మి, పూనెం పోలమ్మ, ధర్మసోతు పద్మ, సిబ్బంది వెంకటేష్, సాయి, సింగ్, రాంబాబు, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## కెప్టెన్ బంజర సర్పంచ్ ఆరెం అచ్చమ్మ ఆధ్వర్యంలో పండుగల వన మహోత్సవం.

- మొక్కలు నాటిన ఎంపీడీవో ధరావత్ సోంలాల్.
- పల్లెల్లో పచ్చదనాన్ని పెంపొందించటమే వన మహోత్సవ లక్ష్యం.
- ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని పిలుపు.






**కామేపల్లి ఆగస్టు 25 మీ వార్త ప్రతినిధి:**

కామేపల్లి మండలం కెప్టెన్ బంజర గ్రామంలో సర్పంచ్ ఆరెం అచ్చమ్మ ఆధ్వర్యంలో మంగళవారం పండుగ వాతావరణం లో వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అచ్చమ్మ, ఎంపీడీవో ధరావత్ సోంలాల్ మొక్కలు నాటారు. వన మహోత్సవ కార్యక్రమం విశిష్టతను గ్రామస్తులకు వివరించారు. పల్లెల్లో పచ్చదనాన్ని పెంపొందించడమే వన మహోత్సవం ప్రధాన లక్ష్యం అన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని, భావితరాల వారికి ఉజ్వల భవిష్యత్తు ఇ వ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ అద్దంకి శ్రీ రాణి, పంచాయతీ కార్యదర్శి రాంలాల్, ఫీల్డ్ అసిస్టెంట్ మూతి శ్రీను, గ్రామస్తులు పాల్గొన్నారు.

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీసు ఉద్యోగాల కొరకు ప్రయత్నించే అభ్యర్థులకు ఉచిత సెమీ రెసిడెన్షియల్ కోచింగ్.

- 7,437 పోలీసు ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ యువత సద్వినియోగం చేసుకోవాలి: జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్.



**కొత్తగూడెం ఆగస్టు 25 మన మీ వార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోలీసు శాఖలోని సివిల్, ఏఆర్, టీజీఎస్పీ విభాగాలతో పాటు ఎస్పీఎఫ్, జైళ్ల శాఖ, ఫైర్ విభాగాల్లో సుమారు 7,437 ఖాళీల భర్తీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన నేపథ్యంలో, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నిరుద్యోగ యువతకు పోలీసు ఉద్యోగాల సాధనలో తోడ్పడేందుకు జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఉచిత సెమీ రెసిడెన్షియల్ కోచింగ్ నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ వెల్లడించారు.

జిల్లాలోని పేద, గ్రామీణ, గిరిజన మరియు మారుమూల ప్రాంతాలకు చెందిన యువతి, యువకులకు నాణ్యమైన శిక్షణ అందించి పోలీసు ఉద్యోగాలకు సిద్ధం చేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు. ఈ కోచింగ్‌లో భాగంగా అనుభవజ్ఞులైన అధ్యాపకులచే రాత పరీక్షలకు సంబంధించిన శిక్షణతో పాటు, పోలీసు అధికారుల పర్యవేక్షణలో ఫిజికల్ ట్రైనింగ్ ఉచితంగా అందించబడుతుందని తెలిపారు. అభ్యర్థులకు మధ్యాహ్న భోజన వసతి కూడా కల్పించబడుతుందని చెప్పారు. పోలీసు శాఖలో చేరాలనే ఆసక్తి ఉన్న అభ్యర్థులు 26-08-2026 నుండి 31-08-2026 వరకు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఇవ్వబడిన దరఖాస్తు ఫారాన్ని పూర్తి వివరాలతో నింపి, విద్యార్హతలకు సంబంధించిన స్టడీ సర్టిఫికెట్లు, ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులను జతచేసి సమర్పించాలని సూచించారు. మహిళా అభ్యర్థులు కూడా ఈ అవకాశాన్ని తప్పకుండా వినియోగించుకోవాలని కోరారు. కోచింగ్ కోసం దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల సంఖ్య అధికంగా ఉండే అవకాశం ఉన్నందున, అర్హులైన, ప్రతిభావంతులైన అభ్యర్థులను పారదర్శకంగా ఎంపిక చేసేందుకు 06-09-2026 (ఆదివారం) నాడు కొత్తగూడెం, పాల్వంచ, ఇల్లందు, భద్రాచలం, మణుగూరు పట్టణాలలో ప్రత్యేక స్క్రీనింగ్ టెస్ట్ (అర్హత పరీక్ష) నిర్వహించబడుతుందని తెలిపారు. స్క్రీనింగ్ టెస్ట్‌లో అర్హత సాధించిన అభ్యర్థులకు కోచింగ్ ప్రారంభ తేదీ, శిక్షణా కేంద్రం మరియు ఇతర పూర్తి వివరాలను అధికారికంగా మీడియా ద్వారా ప్రకటిస్తామని వెల్లడించారు. సమాచారం కొరకు ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మొబైల్ నెంబర్ 8712682013 సంప్రదించవలసినదిగా తెలియజేశారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, "పోలీసు ఉద్యోగం లక్ష్యంగా పెట్టుకున్న యువతి, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. క్రమశిక్షణతో కృషి చేసి తెలంగాణ పోలీసు శాఖలో ఉద్యోగం సాధించి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలి. జిల్లా పోలీసు శాఖ అందిస్తున్న ఈ ఉచిత కోచింగ్‌ను ప్రతి అభ్యర్థి వినియోగించుకోవాలని కోరుతున్నాను" అని ఆకాంక్షించారు.

# ఆర్టీసీ యాజమాన్యం అంగీకరించిన హామీలను తక్షణమే అమలు చేయాలి.

- ఉద్యోగ భద్రత, పెంచిన పని భారం తగ్గించాలి.
- టి ఎస్ ఆర్టిసి స్టాఫ్ అండ్ వర్కర్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు హెచ్ బసవయ్య డిమాండ్.
- ఆర్టీసీ కార్మికుల నిరాహార దీక్షకు సంఘీభావం తెలిపిన సి ఐటియు,రైతు సంఘం నాయకులు.

**సత్తుపల్లి ఆగస్టు 25 మీ వార్త టౌన్ రిపోర్టర్:**


ప్రభుత్వం ఆర్టీసీ యాజమాన్యంతో అంగీకరించిన హామీలను తక్షణమే అమలు చేయాలని ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు హెచ్ బసవయ్య డిమాండ్ చేశారు.సత్తుపల్లి ఆర్టీసీ డిపో ఎదుట డిపో కమిటీ సెక్రెటరీ దొరబాబు అధ్యక్షతన నిర్వహించిన నిరాహార దీక్షలో సభ పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ ఉద్యోగులకు అలివేన్స్ 80% పెంచి అమలు చేయాలని 2021 ఫ్లేస్కేల్ అరియర్స్ స్పష్టతనిచ్చి అమల పరచాలని కోరారు. అర్హత కలిగిన కార్మికులకు జూనియర్ అసిస్టెంట్ ప్రమోషన్లు కల్పించాలని, ఉద్యోగులకు ఉద్యోగ భద్రత రెగ్యులరేషన్ చేపట్టాలని పేర్కొన్నారు.ఆర్టీసీలో పెంచిన పని భారం తగ్గించాలని రిటైర్డ్ ఐన కార్మికులకు తక్షణమే రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించాలని ప్రభుత్వాన్ని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సిఐటి యు,జిల్లా కమిటీ సభ్యులు కొలికపోగు సర్వేశ్వరరావు, సిఐటియు నాయకులు మోరంపూడి పాండురంగారావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు సత్యనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్, ఆర్టీసీ ఉద్యోగుల నిరసన దీక్షను ఉద్దేశించి మాట్లాడుతూ,ఆర్టీసీ ఉద్యోగులు చేస్తున్న నిరసన దీక్షలలో న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, ఆర్టీసీ ఈడీ కమిటీతో అంగీకరించిన అంశాలపై తగిన నిర్ణయం తీసుకోవాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.. నిరసన దీక్ష నిరసన దీక్షితులకు సిఐటి జిల్లా ఉపాధ్యక్షుడు మల్లూరు పాల్గొని సంఘీభావాన్ని తెలిపారు, మహిళా సంఘం డివిజన్ అధ్యక్షులు చెరుకు రత్నకుమారి, పుష్పవల్లి పాల్గొని సంఘీభావం తెలిపారు కార్యక్రమంలో డిపో సెక్రటరీ దొరబాబు, రీజన్ సహ కార్యదర్శి కృష్ణారెడ్డి, డిపో కమిటీ అధ్యక్షులు ఎస్ వి రావు, ఎన్ జాకబ్, జగన్నాథం, కృష్ణవేణి, మంజురాణి, ధనలక్ష్మి, పలువురు ఆర్టీసీ కార్మికులు యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్లలో ఫస్ట్ లిస్ట్‌కే మొదట ప్రాధాన్యం ఇవ్వాలి.

- శివలింగాపురం మున్సిపాలిటీ ప్రజల విజ్ఞప్తి..
ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు వినతి.

**మణుగూరు ఆగస్టు 25 మీ వార్త ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలోని శివలింగాపురం మున్సిపాలిటీ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలుపై లబ్ధిదారుల్లో నెలకొన్న సందిగ్ధతను తొలగించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్ల మొదటి జాబితాలో ఇప్పటికే పేర్లు ఉన్న అర్హులైన కుటుంబాలకే తొలి ప్రాధాన్యత ఇవ్వాలని పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును వారు కోరుతున్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా గతంలో నిర్వహించిన సర్వేలు, పరిశీలనల అనంతరం మొదటి జాబితాలో పలువురు అర్హుల పేర్లు నమోదయ్యాయి. అయితే తదుపరి దశలో ఇళ్ల మంజూరు ప్రక్రియలో మొదటి జాబితాలో ఉన్నవారికే ప్రాధాన్యత ఇస్తారా? లేక కొత్తగా లబ్ధిదారులను ఎంపిక చేస్తారా? అనే అంశంపై స్పష్టత లేకపోవడంతో ప్రజల్లో అయోమయం నెలకొంది. మొదటి జాబితాలో పేరు నమోదైన కుటుంబాలు ఇప్పటికే ప్రభుత్వ పరిశీలన ప్రక్రియలో తమ వివరాలను సమర్పించాయని, అర్హతలను పరిశీలించిన అనంతరం వారి పేర్లు




జాబితాలోకి వచ్చినందున తదుపరి దశలో వారికి ప్రాధాన్యత ఇవ్వడం సమంజసమని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఒకసారి జాబితాలో పేరు వచ్చి, మళ్లీ కొత్తగా ఎంపిక ప్రక్రియ చేపడితే గతంలో ఎంపికైన అర్హుల పరిస్థితి ఏమిటన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయని వారు పేర్కొంటున్నారు. ఇప్పటికే సొంత ఇల్లు లేక, అద్దె ఇళ్లలో లేదా తాత్కాలిక నివాసాల్లో జీవిస్తున్న పేద కుటుంబాలు ఇందిరమ్మ ఇళ్ల కోసం ఎదురుచూస్తున్నాయి. రోజువారీ కూలీ పనులు చేసుకుంటూ జీవించే కుటుంబాలకు సొంత ఇల్లు నిర్మించుకోవడం ఆర్థికంగా భారంగా మారడంతో ప్రభుత్వ సాయం కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో అర్హత కలిగిన మొదటి జాబితా లబ్ధిదారులను విస్మరించకుండా, వారికి మొదటి ప్రాధాన్యత కల్పించాలని ప్రజలు కోరుతున్నారు. అదేవిధంగా మొదటి జాబితాలో పేరు ఉన్నప్పటికీ ఏదైనా కారణంతో ఇప్పటివరకు మంజూరు పొందని అర్హుల వివరాలను మరోసారి పరిశీలించి, నిజమైన అర్హులకు న్యాయం చేయాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. అర్హత విషయంలో ఎలాంటి అన్యాయం జరగకుండా పారదర్శకంగా ఎంపిక ప్రక్రియ కొనసాగించాలని కోరుతున్నారు.శివలింగాపురం మున్సిపాలిటీ పరిధిలో మొదటి జాబితాలో ఉన్న అర్హుల పరిస్థితిపై స్పష్టత ఇవ్వడంతో పాటు, వారి పేర్లను పరిగణనలోకి తీసుకుని తొలి ప్రాధాన్యతతో ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసేలా సంబంధిత అధికారులతో మాట్లాడాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును స్థానిక ప్రజలు కోరుతున్నారు. ప్రభుత్వం తీసుకునే నిర్ణయం కోసం మొదటి జాబితాలో ఉన్న కుటుంబాలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి.

# ఈ నెల 25న దర్శనం మరియు ఆర్జితసేవలు టికెట్లు విడుదల

- సెప్టెంబరు నెలకు సంబంధించి శ్రీస్వామివారి స్పర్శదర్శనం, శీఘ్ర, అతిశీఘ్ర దర్శనాలు మరియు ఆర్జితసేవా టికెట్లు ఈ నెల 25న విడుదల
- రాష్ట్ర ప్రభుత్వ మనమిత్ర వాట్సప్ ద్వారా టికెట్లు పొందే అవకాశం
- ఏ.పి.టి.ఎస్ వారి వెబ్‌సైట్ లిలిలి.బిఎబ.జీజూ.ఙనీల.తిని ద్వారా కూడా టికెట్లు పొందే సదుపాయం.
- టికెట్ల లభ్యతను బట్టి ఒక గంట ముందువరకు కూడా ఆర్జితసేవా టికెట్లు పొందే ఏర్పాటు
- కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు

**శ్రీశైలం :** సెప్టెంబరు మాసానికి సంబంధించి శ్రీస్వామివారి స్పర్శదర్శనం, శీఘ్ర, అతిశీఘ్రదర్శనం మరియు ఆర్జితసేవాట కెట్లను రేపు (25.08.2026) విడుదల చేయనున్నట్లు కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు తెలిపారు. భక్తులు సులభంగా ఆయా టికెట్లు పొందేందుకు వీలుగా 90శాతం టికెట్లను రాష్ట్ర ప్రభుత్వ మనమిత్ర వాట్సప్ ద్వారా పొందే అవకాశం కల్పించడం జరుగుతోందన్నారు. మిగిలిన 10 శాతం టికెట్లను ఏ.పి.టి.ఎస్ వారి వెబ్‌సైట్ లిలిలి.బిఎబ.జీజూ.ఙనీల.తిని ద్వారా పొందవచ్చునని అన్నారు. అలాగే పరోక్షసేవాటికెట్లను కూడా మనమిత్ర వాట్సప్ మరియు ఆన్‌లైన్ ద్వారా పొందవచ్చునన్నారు. శ్రీశైలానికి స్వయంగా విచ్చేయలేని భక్తులు వారి గోత్రనామాలతో ఆయా సేవలను పరోక్షంగా జరిపించుకునే వీలుగా దేవస్థానం ఈ పరోక్షసేవలను నిర్వహించడం జరుగుతోందన్నారు. ఇంకా వారు మాట్లాడు తూ ఆయా పౌరసేవలను సమర్థవంతంగా, వేగంగా, పారదర్శకంగా అందించేందుకు వీలుగా వచ్చిన ఈ వాట్సాప్ గవర్నెన్స్ విధానంలో పౌరులు పలు శాఖలకు సంబంధించిన ఆయా సేవలను పొందే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిం దన్నారు. ఆయా సేవలను సులభతరంగా అందిం చేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం మనమిత్ర వాట్సాప్ నెంబరును 9552300009 అందుబాటులోకి తేవడం జరిగిందన్నారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ గవర్నెన్స్‌గా ఈ వాట్సాప్ విధానాన్ని ప్రభుత్వం అమలులోకి తీసుకొచ్చిందన్నారు. కాగా ఈ మనమిత్ర వాట్సాప్ ద్వారా దేవదాయశాఖ పరిధిలోని పలు ఆలయాల దర్శనం టికెట్లు, ఆర్జితసేవాటికెట్లు, ప్రసాదాల టికెట్లు మరియు విరాళాలను చెల్లించే విధానాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిందన్నారు. ఈ క్రమములో వాట్సాప్ ద్వారా శ్రీశైలదేవస్థానం నందలి శ్రీస్వామివారి స్పర్శదర్శనం, శీఘ్రదర్శనం, అతిశీఘ్రదర్శనం టికెట్లను పొందవచ్చునని తెలియజేశారు. అదేవిధంగా శ్రీస్వామివారి ఆర్జిత గర్భాలయఅభిషేకం, ఆర్జితసామూహిక అభిషేకం, కుంకుమార్చన, గణపతిహోమం, రుద్రహోమం, మహామృత్యుంజయహోమం, చండీహోమం, కల్యాణోత్సవం, అన్నప్రాశన, అక్షరాభ్యాసం మొదలైన ఆయా 14 రకాల ఆర్జితసేవలకు సంబంధించిన సేవా టికెట్లను కూడా పొందవచ్చునని పేర్కొన్నారు. ఆన్‌లైన్ ద్వారా కూడా దర్శనం మరియు ఆర్జితసేవాటికెట్లను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. తదుపరి వారాంతపు రోజులు, సెలవురోజులు మరియు సోమవారం, ఇతర పర్వదినాలలో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందన్నారు. ఈ రోజులలో ముందస్తు టికెట్లు దొరకని భక్తులు టికెట్ అందుబాటులో ఉండే మంగళ, బుధ, గురు, శుక్రవారాలలో ఆయా టికెట్లను పొందవచ్చు. ఆయా సేవాటికెట్లు పొందినవారు విధిగా మనమిత్ర లేదా ఆన్‌లైన్ ద్వారా పొందిన టికెట్ కాపీని ( హార్డుకాపీ) మరియు ఆధార్ కార్డు ఒరిజినల్ లేదా జిరాక్స్ కాపీని తప్పని సరిగా తెచ్చుకోవలసివుంటుందన్నారు. ఆయా సేవాటికెట్లను



## కెనడా దిగుమతులపై 50 శాతం సుంకాలు..



అమెరికా, కెనడా దేశాల మధ్య నెలకొన్న వాణిజ్య యుద్ధం మరింత తీవ్రరూపం దాల్చింది. కెనడా నుంచి దిగుమతి అయ్యే కార్లు, ట్రక్కులు, వాహన విడిభాగాలు, ఉక్కుపై ఏకంగా 50 శాతం మేర సుంకాలను విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. ఈ కొత్త టారిఫ్‌లు 2027 జనవరి 1 నుంచి అమల్లోకి వస్తాయని ఆయన స్పష్టం చేశారు. తమ దేశ వ్యవసాయ ఉత్పత్తులపై కెనడా అధిక సుంకాలను విధిస్తోందని, దీనివల్ల అమెరికా రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతోందని ట్రంప్ ఆరోపించారు. కెనడా వైఖరి కారణంగానే తమకు 60 బిలియన్ డాలర్ల వాణిజ్య లోటు ఏర్పడిందని ఆయన మండిపడ్డారు. ఇకపై కెనడాను ప్రత్యేక దేశంగా పరిగణించబోమని, వాణిజ్య వ్యవహారాల్లో ఆ దేశంతో కలిసి ముందుకు సాగడం కష్టంగా మారిందని వ్యాఖ్యానించారు. కెనడా వాణిజ్యంలో 95 శాతం వాటా అమెరికాతోనే ముడిపడి ఉందని, తమతోనే ఆ దేశానికి అత్యధిక అవసరం ఉందని ట్రంప్ పేర్కొన్నారు. అయితే, అమెరికా లో తయారైన వస్తువులకు మాత్రం ఈ సుంకాల నుంచి మినహాయింపు ఉంటుందని ఆయన వెల్లడించారు. ఇరు దేశాల మధ్య ఇటీవల జరిగిన వాణిజ్య చర్చలు విఫలమ వ్వడంతోనే ట్రంప్ ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ట్రంప్ నిర్ణయంపై కెనడా ప్రధాని మార్క్ కార్నీ తీవ్రంగా స్పందించారు. అమెరికాపై ప్రతీకార సుంకాలను విధిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ సుంకాలు సెప్టెంబర్ 8 నుంచే అమల్లోకి వస్తాయని ఆయన వెల్లడించారు.

## శాసనసభ ఎస్సీ కులాల సంక్షేమ కమిటీ తొలి భేటీ

**కరీంనగర్ :** దళితుల సంక్షేమంపై చర్చహైదరాబాద్ లోని తెలంగాణ శాసనసభ స్పీకర్ ఛాంబర్ అసెంబ్లీ భవనంలో సోమవారం షెడ్యూల్ కులాల సంక్షేమ కమిటీ తొలి సమావేశం జరిగింది. శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసన మండలి స్పీకర్ గుత్తా సుఖేందర్ రెడ్డి సమక్షంలో జరిగిన ఈ సమావేశానికి కమిటీ చైర్మన్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అధ్యక్షత వహించారు. రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు తర్వాత సంక్షేమ పథకాల ప్రభావంపై సమీక్ష చేపట్టాలని సభ్యులు సూచించారు. ఎస్సీ వర్గాలకు ప్రభుత్వం అమలు చేస్తున్న విద్య, ఉపాధి, గృహ, భూ పంపిణీ, ఆర్థిక అభివృద్ధి పథకాల అమలుపై చర్చ జరిగింది. ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల వినియోగం, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన, గురుకులాలు, హాస్టళ్ల నిర్వహణపై ప్రత్యేక అధ్యయనం చేయాలని సమావేశం అభిప్రాయపడింది. ఎస్సీలకు సంబంధించిన భూ సమస్యలు, అట్రాసిటీ కేసులు, విద్యా అవకాశాలు, ఉపాధి కల్పన వంటి అంశాలపై జిల్లా స్థాయి సమీక్షలు నిర్వహించాలని సమావేశం ప్రతిపాదించింది. ప్రభుత్వ శాఖల అధికారులు, సంక్షేమ శాఖల నుంచి సమగ్ర వివరాలు తీసుకుని, అవసరమైతే జిల్లాల పర్యటనలు చేపట్టాలని సభ్యులు కోరారు.ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, మందుల సామెల్, ఎడ్మ బొజ్జు, కేఆర్ నాగరాజు, కె.మాణిక్ రావు, విజయుడు, కౌన్సిల్ సభ్యులు పింగిళి శ్రీపాల్ రెడ్డి, బస్వరాజు సారయ్యతోపాటు ఆయా సభల అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను ప్రాధాన్యతగా తీసుకుని పరిష్కరించాలి

**జయశంకర్ భూపాలపల్లి :** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ అధికారులను ఆదేశించారు. ?సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి 27 దరఖాస్తులను స్వీకరించారు. ?ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులు ప్రాధాన్యతగా తీసుకుని పరిష్కరించాలని ఆదేశించారు. ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి జాప్యానికి తావులేకుండా పరిష్కరించి పోర్టల్ లో నమోదు చేయాలని సూచించారు. ప్రజల సమస్యల పట్ల అధికారులు స్పందిస్తూ, వినతులను పరిష్కరించాలని సూచించారు. ?ఈ కార్యక్రమంలో అదనపు స్థానిక సంస్థల కలెక్టర్ విజయలక్ష్మి, డిఆర్వో వసంత కుమారి, ఆర్డిఓ హరికృష్ణ, శిక్షణా డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గుంతలమయమైన ప్రధాన రహదారి

**మిర్యాలగూడ :** పట్టణంలోని ఈదులగూడ చౌరస్తా వద్ద ప్రధాన రహదారి గుంతలమయంగా మారడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారిపై ఏర్పడిన భారీ గుంతల్లో కొద్దిపాటి వర్షానికే నీరు నిలిచిపోవడంతో గుంతలు కనిపించకుండా పోతున్నాయి. దీంతో మలుపు వద్ద ప్రమాదాల ముప్పు మరింత పెరిగిందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ మార్గంలో నిత్యం అధిక సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుండటంతో రహదారి పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారింది. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు గుంతలను తప్పించుకునే క్రమంలో ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు.సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ప్రధాన రహదారిపై ఉన్న గుంతలను శాశ్వతంగా పూడ్చడంతో పాటు, ప్రమాదకరమైన మలుపు వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి, అవసరమైన రహదారి భద్రతా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## 22ఏపై ప్రభుత్వమే చిత్తశుద్ధితో వుంది కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి




**కరీంనగర్ :** 22ఏ భూముల సమస్యను పరిష్కరించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ మంత్రి అధికారులతో సమీక్షించి సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారని తెలిపారు. కలెక్టర్, రెవెన్యూ అధికారులు విచారణ జరుపుతున్నందున 22ఏ పరిధిలో ఉన్న వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ప్రభుత్వం సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటుండగా ప్రతిపక్షాలు ధర్నాలు, ఆందోళనల పేరుతో రాజకీయ లబ్ధి పొందాలని చూడటం విడ్డూరమన్నారు. గత బీఆర్ఎస్ పాలనలో ధరణి పేరుతో ప్రజలను ఇబ్బందులకు గురిచేసి భూదందాలకు పాల్పడ్డారని ఆరోపించారు. 22ఏ బాధితుల పక్షాన ప్రభుత్వం నిలుస్తుందని నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు. సమావేశంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మహిళను వేధించిన వ్యక్తి అరెస్ట్

**కరీంనగర్ రూరల్ :** మమ్మక్కల్ గ్రామానికి చెందిన ఓ వివాహితను బెదిరించి లైంగికంగా వేధించిన సీతారాంపూర్‌కు చెందిన బైక్ మెకానిక్ మెడిదొడ్డి సాయికుమార్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. పరిచయాన్ని ఆసరాగా చేసుకుని ఫోన్‌లు, మెసేజ్‌లు చేయడంతో పాటు భర్త లేని సమయంలో ఇంటికి వచ్చి బెదిరించి వేధించినట్లు బాధితురాలు ఫిర్యాదు చేసింది.ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు సీసీ కెమెరా దృశ్యాలు, సాక్షుల వాంగ్మూలాలను సేకరించారు. పరారీలో ఉన్న సాయికుమార్ గణేశ్‌నగర్‌లోని తన బైక్ మెకానిక్ షాపు వద్ద ఉన్నట్లు సమాచారం అందడంతో కరీంనగర్ రూరల్ ఇన్‌స్పెక్టర్ ఎ. నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిని కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించనున్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు. బాధితురాలికి భరోసా సెంటర్ ద్వారా సహాయం అందించి, వైద్య పరీక్షల కోసం ఆసుపత్రికి తరలించినట్లు పేర్కొన్నారు.

## వెలుగులోకి “ ఖని “ ప్రయాణ ప్రాంగణం.

**గోదావరిఖని:** గోదావరిఖని ప్రయాణ ప్రాంగణం రామగుండం నియోజకవర్గం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ చొరవతో వెలుగులోకి ప్రయాణ ప్రాంగణం రావడం స్థానిక ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. గోదావరిఖని ప్రయాణ ప్రాంగణం ప్రయాణికులకు, స్థానిక ప్రజలకు సుందరంగా కనిపించే విధంగా ప్రయాణ ప్రాంగణం కు అడ్డుగా ఉన్న చెట్లను, దుకాణాలను తొలగించడం మూలంగా గోదావరిఖని ప్రయాణ ప్రాంగణం అందరికీ కనిపించేలా విధంగా సుందరంగా తయారు చేశారు. ఇంతకు పూర్వము గోదావరిఖని ప్రయాణ ప్రాంగణం భారీ చెట్ల మూలంగా, దుకాణాల సముదాయంతో ప్రయాణ ప్రాంగణం ప్రయాణికులకు, ప్రజలకు కనిపించకపోవడంతో ప్రయాణ ప్రాంగణం ఎక్కడ ఉంది అని తెలిసేది కాదు ప్రస్తుతము ప్రయాణ ప్రాంగణం కు అడ్డుగా ఉన్న వాటిని తొలగించడంతో ప్రయాణికులకు, ప్రజలకు గోదావరిఖని ప్రయాణ ప్రాంగణం వెలుగులోకి వచ్చింది. ప్రస్తుతం గోదావరిఖని ప్రయాణ ప్రాంగణం అందరికీ కనిపించేలాగా రాత్రి పూట ఐమాక్స్ లైటింగ్లతో సుందరంగా కనిపించేలాగా స్థానిక ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ చొరవ తీసుకున్నారు. ప్రయాణం ప్రాంగణం ముందు భారీ వాహనాలకు, ప్రయాణికులకు ఇబ్బంది కలిగిస్తున్న ఆటోలను సైతం ప్రయాణ ప్రాంగణానికి దూరంగా మార్చారు. గోదావరిఖని ప్రయాణికులకు ప్రయాణ ప్రాంగణం కనిపించేలాగా చేసిన రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ కు స్థానిక ప్రజలు, ప్రయాణికులు కృతజ్ఞతలు తెలిపారు.

# 'ఇరుముడి' బాక్సాఫీస్ ప్రభంజనం.. 2026లో అత్యధిక ఫుట్‌ఫాల్స్ సాధించిన తెలుగు సినిమా!

మాస్ మహారాజా రవితేజ నటించిన 'ఇరుముడి' బాక్సాఫీస్ వద్ద తన జోరును ఏమాత్రం తగ్గించడం లేదు. విడుదలైన తొలి రోజు నుంచే ప్రేక్షకుల నుంచి భారీ స్పందన అందుకుంటున్న ఈ ఎమోషనల్ యాక్షన్ డ్రామా.. వరుసగా రికార్డులు బద్దలు కొడుతూ దూసుకుపోతోంది. ఇప్పటికే తొలి వీకెండ్‌లోనే రూ.80 కోట్ల గ్రాస్ మార్క్‌ను అత్యంత వేగంగా అందుకున్న ప్రాంతీయ చిత్రాల్లో ఒకటిగా నిలిచిన ఈ సినిమా.. తాజాగా మరో అరుదైన ఘనతను తన ఖాతాలో వేసుకుంది. 'ఇరుముడి' 2026లో విడుదలైన తెలుగు సినిమాల్లో తొలి ఆదివారం అత్యధిక మంది ప్రేక్షకులు థియేటర్లకు వచ్చిన చిత్రంగా నిలిచింది. ఫుట్‌ఫాల్స్ పరంగా ఈ సినిమా సరికొత్త రికార్డు నమోదు చేయడం ఇప్పుడు టాలీవుడ్ ట్రేడ్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ముఖ్యంగా ఈ ఘనతను టికెట్ ధరల పెంపు లేకుండానే, అలానే హాలీడేస్ కూడా లేని సమయంలో ఈ ఘనత సాధించడం విశేషం. సాధారణ టికెట్ ధరలతోనే ప్రేక్షకులు భారీ సంఖ్యలో థియేటర్లకు రావడం 'ఇరుముడి'పై ఉన్న క్రేజ్‌కు నిదర్శనంగా నిలుస్తోంది. సినిమాకు వచ్చిన పాజిటివ్ టాక్, మౌత్ పబ్లిసిటీ 'ఇరుముడి'కు ప్రధాన బలంగా మారింది. సినిమా చూసిన ప్రేక్షకులు తమ కుటుంబ సభ్యులు, స్నేహితులకు సిఫార్సు చేయడంతో థియేటర్లకు వచ్చే వారి సంఖ్య మరింత పెరిగినట్లు తెలుస్తోంది. మాస్ ఎలిమెంట్స్‌తో పాటు ఎమోషనల్ సన్నివేశాలు కూడా ప్రేక్షకులను ఆకట్టుకోవడంతో ఫ్యామిలీ ఆడియన్స్ నుంచి మంచి స్పందన లభిస్తోంది. దీంతో కేవలం ఓపెనింగ్ వీకెండ్‌కే పరిమితం కాకుండా.. లాంగ్ రన్‌లోనూ సినిమా భారీ వసూళ్లు సాధించే అవకాశాలు కనిపిస్తున్నాయి. వరుస రికార్డులతో దూసుకుపోతున్న 'ఇరుముడి'.. రవితేజ కెరీర్‌లో అత్యంత విజయవంతమైన చిత్రాల్లో ఒకటిగా నిలిచే దిశగా పయనిస్తోంది. ఇప్పటికే ఓపెనింగ్ వీకెండ్‌లో భారీ వసూళ్లు సాధించిన ఈ సినిమా.. సోమవారం నుంచి కూడా బాక్సాఫీస్ వద్ద అదే జోరును కొనసాగిస్తుందా? అనేది ఆసక్తికరంగా మారింది. ప్రేక్షకుల సపోర్ట్ ఇలాగే కొనసాగితే రాబోయే రోజుల్లో ఈ సినిమా మరిన్ని బాక్సాఫీస్ మైలురాళ్లను అందుకోవడం ఖాయమని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. 'ఇరుముడి' చిత్రానికి శివ నిర్వాణ దర్శకత్వం వహించారు. ఎమోషన్, యాక్షన్ అంశాలను సమతూకంగా మేళవిస్తూ ఆయన తెరకెక్కించిన తీరు ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. రవితేజతో పాటు సినిమాలో సాయి కుమార్, ప్రియా భవానీ శంకర్, బేబీ నక్షత్ర కీలక పాత్రలు పోషించారు.మొదటి వీకెండ్‌లోనే రూ.80 కోట్లకు పైగా గ్రాస్ సాధించడం, ఇప్పుడు 2026లో అత్యధిక తొలి ఆదివారం ఫుట్‌ఫాల్స్ నమోదు చేసిన తెలుగు చిత్రంగా నిలవడం ద్వారా 'ఇరుముడి' బాక్సాఫీస్ రన్ ఏ స్థాయిలో ఉందో అర్థమవుతోంది.







# సర్దార్ 2 ఫస్ట్ సింగిల్ ఆన్ ది వే.. ఆసక్తి రేకెత్తిస్తోన్న కార్తీ లుక్

కోలీవుడ్ నటుడు కార్తీ టైటిల్ రోల్‌లో నటించిన చిత్రం సర్దార్. పీఎస్ మిత్రన్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రానికి సీక్వెల్ సర్దార్ 2 వస్తుందని తెలిసిందే. మిషన్ కంబోడియా నేపథ్యంలో సాగే సర్దార్ 2 లో తంగలాన్ ఫేం మాళవిక మోహనన్, అమిగోస్ ఫేం ఆషికా రంగనాథ్ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. సెన్సేషనల్ మ్యూజిక్ డైరెక్టర్ సామ్ సి.ఎస్ ఈ చిత్రానికి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. తాజాగా ఈ చిత్రం నుంచి మ్యూజికల్ ప్రమోషనల్ అప్‌డేట్ వచ్చింది. సర్దార్ 2 మీఎఅశ్రీఎవవతీు ఫస్ట్ సింగిల్‌ను రేపు లాంచ్ చేయనున్నట్టు తెలియజేస్తూ ఫస్ట్ లుక్ విడుదల చేశారు. పోస్టర్‌లో కార్తీ మురుగన్ శూలాన్ని చేతపట్టుకొని ఉండగా.. మరోవైపు నెమళ్లను చూడొచ్చు. తాజా లుక్ సాంగ్ ఎలా ఉండబోతుందని క్యూరియాసిటీ పెంచేస్తుంది. ప్రిన్స్ పిక్చర్స్ పతాకంపై ఎస్. లక్ష్మణ్ కుమార్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ మూవీని పాన్-ఇండియా స్థాయిలో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా రిలీజ్ చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. సర్దార్ 2ను కథానుగుణంగా కజకిస్తాన్, అజర్‌బైజాన్, జార్జియాలో చిత్రీకరించేలా ప్లాన్ చేసిందట పీఎస్ మిత్రన్ టీం.



# ది ప్యారడైజ్ ప్రమోషన్స్ టైం.. గెట్ రెడీ అంటోన్న నాని టీం..!

టాలీవుడ్ స్టార్ యాక్టర్ నాని అభిమానులతోపాటు మూవీ లవర్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ప్రాజెక్ట్ ది ప్యారడైజ్ (ఒఇజు ౹ాూ=ాణ×ాజు). దసరా ఫేం శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో మోహన్ బాబు, తనికెళ్లభరణి కీలక పాత్రలు పోషిస్తున్నారు. మేకర్స్ ఇప్పటికే లాంచ్ చేసిన నాని, మోహన్ బాబు పోస్టర్లు, గ్లింప్స్ తోపాటు టీజర్ సినిమాపై హైప్ పెంచేస్తున్నాయి. ది ప్యారడైజ్‌పై ఇప్పటికే రెండు రిలీజ్ డేట్స్‌లో మార్పులు చేశారని తెలిసిందే. ఫైనల్‌గా సెప్టెంబర్ 24న 2026 గ్రాండ్‌గా విడుదల కానుంది. పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కుతున్న ఈ సినిమా విడుదలకు ఇంకో నెల మాత్రమే ఉంది. ఈ నేపథ్యంలో నాని టీం ఇక ప్రమోషనల్ ప్లాన్‌తో బిజీగా మారబోతుందన్న వార్త మూవీ లవర్స్‌ను ఖుషీ చేస్తోంది. కీర్తి సురేశ్‌పై వచ్చే స్పెషల్ సాంగ్ త్వరలో విడుదల చేయనున్నారు. ఈ సాంగ్ లాంచ్‌తో ప్రమోషనల్ ప్లాన్ మొదలు కానుందని ఇన్‌సైడ్ టాక్. తెలుగుతోపాటు ప్రధాన భారతీయ భాషల్లో విడుదల కానున్నఈ మూవీలో నాని నయా అవతార్ ప్రేక్షకులకు గూస్ బంప్స్ తెప్పించడం ఖాయమని రషెష్ క్లారిటీ ఇచ్చేస్తున్నాయి. మొత్తానికి త్వరలోనే నాని టీం ప్రమోషన్స్ షురూ కాబోతున్నాయన్న వార్త మూవీ లవర్స్‌ను ఎక్జయిటింగ్‌కు గురి చేస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఈ జాగా మనదే.. అంటూ గూస్‌బంప్స్ తెప్పించే డైలాగ్‌తో షురూ అయిన ది ప్యారడైజ్ టీజర్లో మే ప్యారే ప్యారడైజ్ వాసియో అంటూ మోహన్ బాబు స్టైలిష్ ఎంట్రీ ఇవ్వగా.. సర్కార్ ఉన్నది ఈ దొరల కోసమా..? జనం కోసమా..? అంటూ సాగే సంభాషణలు.. మరోవైపు చీ అని చీదరించుకునే నలుపురంగే మన జెండా.. కాకే దాని మీద గుర్తు అంటూ..నాని ఓ జాతికి నాయకత్వం వహించే నాయకుడిగా అదిరిపోయే యాక్టింగ్‌తో బాక్సాఫీస్ రికార్డులు బద్దలు కొట్టడం ఖాయమని టీజర్ చెప్పకనే చెబుతోంది. ది ప్యారడైజ్‌లో నేషనల్ అవార్డ్ విన్నింగ్ నటి సోనాలి కులకర్ణి కీ రోల్‌లో నటిస్తుండగా.. కిల్ ఫేం రాఘవ్ జుయల్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఈ చిత్రాన్ని ఎస్ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌లో దసరా ఫేం సుధాకర్ చెరుకూరి తెరకెక్కిస్తున్నారు. ఈ మూవీకి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

# భూలోకంలో బాయ్స్ వదులుతారా?.. ఫుల్ ఫన్‌గా ట్రైలర్

అల్లరి నరేష్ హీరోగా వస్తోన్న తాజా చిత్రం 'రంభ ఊర్వశి మేనక'. కామెడీ గోస్ కాస్మిక్ అన్నది ట్యాగ్‌లైన్ ఈ సినిమాకు చంద్రమోహన్ చింతాడ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీని అన్నపూర్ణ స్టూడియోస్--హాస్య మూవీస్ బ్యానర్స్‌పై రాజేష్ దండా, నిమ్మకాయల ప్రసాద్ నిర్మిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన ఫస్ట్ లుక్ పోస్టర్స్, టీజర్ అభిమానులను విపరీతంగా ఆకట్టుకున్నాయి. తాజాగా ఈ మూవీ ట్రైలర్ రిలీజ్ చేశారు మేకర్స్. ఈ ట్రైలర్ చూస్తుంటే ఫుల్ కామెడీని తలపిస్తోంది. ఇంద్రలోకం నుంచి భూలోకానికి వచ్చిన రంభ, ఊర్వశి, మేనక ఎలాంటి ఇబ్బందులు పడ్డారనే కాన్సెప్ట్‌తో ఈ మూవీని తెరకెక్కించినట్లు ట్రైలర్ చూస్తే అర్థమవుతోంది. కాగా.. ఈ చిత్రానికి చైతన్ భరద్వాజ్ సంగీతమందిస్తున్నారు. ఈ మూవీలో నరేష్ వీకే, వెన్నెల కిషోర్, శ్రీనివాస్ రెడ్డి, మురళీధర్ గౌడ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రం సెప్టెంబరు 4న గ్రాండ్ రిలీజ్ కానుంది.

